# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL


అమెరికా స్ఫూర్తితో తెలంగాణలో అభివృద్ధి




సంపుటి : 09 సంచిక : 19 పేజీలు : 08, వెల రూ. 5రూ/ శనివారం- 12 - జూలై- 2025


## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం - 3 గేట్లు ఎత్తి నీటి విడుదల

జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి 1,75,233 క్యూసెక్కులు

మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 81,195 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల



శ్రీశైలం: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి మిగతా..2లో

## భారత్ పక్క చూపులు, యూకే, ఫ్రాన్స్ వైపు మొగ్గు!

అమెరికా దాటి ఆలోచనలు చేస్తోంది భారత్. జనరల్ ఎలక్ట్రిక్ సంస్థ చేస్తున్న జాప్యాన్ని అధిగమించేందుకు యూకే కు చెందిన రక్షణ తయారీ దిగ్గజం రోల్స్ రాయిస్, లేదా ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్‌తో కలిసి..



ఢిల్లీ : భారత్ తన యుద్ధ విమానాల కోసం ఇంజిన్లను అభివృద్ధి చేయడానికి ఇప్పుడు సరికొత్త ఆలోచనలు చేస్తోంది. యునైటెడ్ స్టేట్స్(అమెరికా)ను పక్కనపెట్టి ముందుకు సాగాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకోసం యునైటెడ్ కింగ్‌డమ్(యూకే)కు మిగతా..2లో

## అసెంబ్లీకి కాదు.. జనాల్లోకి రావడం లేదు

- తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రాదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు.
- బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకే కాదు..

ప్రజల మధ్యకు రావడం లేదని మండిపడ్డారు.



హైదరాబాద్, జులై 11: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆయన జనాల్లోకి సైతం వెళ్లడం లేదన్నారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జనాల్లోకి వెళ్తున్నారని గుర్తు చేశారు. మిగతా..2లో

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది. మిగతా..2లో

## అది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు.. కవర్ పాయింట్ ప్రజెంటేషన్

- ద్రోహానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది ద్రోహులను పొట్టన పెట్టుకున్నది కాంగ్రెస్.
- 299:512 శాశ్వత ఒప్పందం చేసుకున్నారని పదే పదే అబద్ధం చెప్పడం సిగ్గుచేటు.
- తెలంగాణను ఆంధ్రతో కలిపింది కాంగ్రెస్ పార్టీ. నీళ్లు వదిలిపెట్టి తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ.



హైదరాబాద్ : ప్రజా భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు 50 ఏళ్లుగా చేసిన మోసాలకు కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. పీసీ ఘోష్ కమిషన్‌కు అదనపు సమాచారం అందించిన తర్వాత హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ద్రోహానికి మారుపేరు కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది ద్రోహులను పొట్టన పెట్టుకున్నది కాంగ్రెస్. తెలంగాణను ఆంధ్రతో కలిపింది కాంగ్రెస్ పార్టీ. నీళ్లు వదిలిపెట్టి తెలంగాణకు ద్రోహం చేసింది కాంగ్రెస్ పార్టీ. అజ్ఞానం, అహంకారంతో రేవంత్ రెడ్డి ఇష్టమొచ్చినట్లు మాట్లాడారు. మిగతా..2లో

## జనాభా’ భారం కాదు ఆస్తి వచ్చే 20 ఏళ్లలో పెనుమార్పులు

- జనాభా ప్రత్యుత్పత్తి రేటులో ఏపీ 2.1 శాతానికి చేరుకోవాలన్న సీఎం
- వికసిత్ భారత్-2047లక్ష్య సాధనకు జనాభా పెరుగుదల కీలకమని వెల్లడి



అమరావతి: జనాభా భారం కాదు, ఆస్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుత కాలంలో జనాభా నియంత్రణ కాదు నిర్వహణ అవసరమన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మిగతా..2లో

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది

- ఏపీ వ్యాప్తంగా నిన్న మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ 2.0
- అందరికీ కృతజ్ఞతలు తెలిపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్
- ఇలాంటి కార్యక్రమాలో విద్యార్థుల భవితకు బంగారు బాట వేయొచ్చని వెల్లడి



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ‘మెగా పేరెంట్-టీచర్ మీటింగ్ (పీటీఎం) 2.0’ కార్యక్రమం విజయవంతం అయిందని చెబుతూ రాష్ట్ర ఐటీ, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దాతలు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమష్టి కృషితోనే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. సమాజం స్వచ్ఛందంగా అందించిన మద్దతు విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

## బిహార్ ఎన్నికలను హైజాక్? చేసేందుకు బీజేపీ ప్లాన్? : రాహుల్ గాంధీ

- కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు
- మహారాష్ట్రలో చేసినట్లుగానే త్వరలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు.
- బీజేపీకి ప్రయోజనాలు చేకూర్చేందుకు పని చేస్తుందని విమర్శించారు.




ఢిల్లీ : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిప్పుల చెరిగారు. మహారాష్ట్రలో చేసినట్లుగానే త్వరలో జరిగే బిహార్ ఎన్నికలను హైజాక్ చేసేందుకు బీజేపీ యత్నిస్తోందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పార్టీలు ఈ చర్యను అడ్డుకుంటాయని చెప్పారు. ఒడిశాలోని భువనేశ్వర్?లో జరిగిన సంవిధాన్ బచావో ర్యాలీలో పాల్గొన్న రాహుల్? ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఎన్నికల సంఘం తమ విధులను నిర్వర్తించడం లేదని, బీజేపీకి ప్రయోజనాలు చేకూర్చేందుకు పని చేస్తుందని

## 75ఏళ్ల రిటైర్‌మెంటుపై రాజకీయ దుమారం

‘ఒక్క దెబ్బకు రెండు పిట్టలు” అంటూ మోదీ, మోహన్ భగవత్‌పై కాంగ్రెస్ విమర్శలు



ఢిల్లీ: రాజకీయ నాయకులు ఎవరైనా సరే 75 ఏళ్లు నిండగానే రిటైర్మెంట్ తీసుకోవాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఆర్?ఎస్?ఎస్? చీఫ్ వ్యాఖ్యలను ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించింది. మోదీకి ఈ ఏడాది 75 ఏళ్లు నిండనున్నాయి. కనుక మోదీని ఉద్దేశించే భగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్? ఎద్దేవా చేసింది. ఇంతకీ ఏం జరిగిందంటే?ఇటీవల మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆర్?ఎస్?ఎస్? చీఫ్? మోహన్ భగవత్ మాట్లాడుతూ, రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. “75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే, మనం ఒక నిర్దిష్ట వయస్సుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం కాస్త పక్కకు జరిగి, వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలి” అని పింగ్లే చేసిన వ్యాఖ్యలను గుర్తుచేశారు. ఇది కాస్తా రాజకీయ దుమారానికి కారణమైంది.

**మోదీ రిటైర్ అవుతారా?** మిగతా..2లో

## భారత్ పక్క చూపులు, యూకే, ఫ్రాన్స్ వైపు మొగ్గు!

చెందిన రక్షణ తయారీ దిగ్గజం రోల్స్ రాయిస్, లేదా ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్‌తో కలిసి యుద్ధ విమాన ఇంజిన్‌లను సంయుక్తంగా అభివృద్ధి చేసే అవకాశాన్ని న్యూఢిల్లీ అన్వేషిస్తున్నట్లు సమాచారం. భారతదేశ తదుపరి తరం(నెక్స్ట్ జనరేషన్) తేజస్ లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ -2 ఫైటర్ జెట్ కోసం అమెరికాకు చెందిన జనరల్ ఎలక్ట్రిక్ ఇంజిన్ల సరఫరాలో జాప్యం నేపథ్యంలో ఈ చర్యకు ఉపక్రమించాల్సి వచ్చినట్టు తెలుస్తోంది. ప్రాంతీయ ఉద్రిక్తతలు పెరుగుతున్నందున, భారతదేశం తన దేశీయ రక్షణ తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవాలని, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించాలని చూస్తోంది.

### భారతదేశ ఫైటర్ జెట్ ఇంజిన్ల కోసం యూకే లేదా ఫ్రాన్స్?

ఉమ్మడి ఫైటర్ జెట్ ఇంజిన్ల ఉత్పత్తి కోసం భారతదేశం రోల్స్ రాయిస్, ఇంకా సఫ్రాన్ మధ్య ఉన్న వెసులుబాట్లను పరిశీలిస్తోంది. ఈ రెండు కంపెనీలు డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ బెంగళూరుకు చెందిన గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ ల్యాబ్‌తో కలిసి పనిచేయడానికి ముందుకొచ్చాయి. మేధో సంపత్తి హక్కులను, సాంకేతిక పరిజ్ఞాన బదిలీని పంచుకోవడానికి కూడా వారు అంగీకరించారని విశ్వసనీయవర్గాల సమాచారం. ఇది.. భారత రక్షణ రంగానికి మరింత ఊపునిచ్చే అంశంగా చెబుతున్నారు.

## మెగా పీటీఎం 2.0 గ్రాండ్ సక్సెస్ అయింది: మంత్రి నారా లోకేశ్

ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచడం, విద్యార్థుల ప్రగతిని సమీక్షించడం, పాఠశాలల అభివృద్ధిలో సమాజ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. 'మెగా పీటీఎం 2.0' ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, విద్యా ప్రమాణాల పెంపునకు సంబంధించిన అనేక అంశాలపై చర్చించడం జరిగిందని మంత్రి వివరించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చిన సూచనలు, సలహాలను స్వీకరించి, వాటిని అమలు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని, విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని నారా లోకేశ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నూతనోత్సాహం నింపడమే కాకుండా, వారి భవిష్యత్ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్రను మరింత క్రియాశీలం చేసిందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## 75ఏళ్ల రిటైర్‌మెంటుపై రాజకీయ దుమారం

ఈ ఏడాది (2025) సెప్టెంబరుతో ప్రధాని నరేంద్ర మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే మోహన్? భగవత్ రిటైర్మెంట్? ప్రస్తావన చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. "పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఎలాంటి స్వాగతం లభిస్తుందో చూడండి! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి ప్రధాని మోదీకి 75 ఏళ్లు పూర్తవుతాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్? గుర్తుచేస్తున్నారు. అలాగే భగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలి" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ ఎక్స్?లో పోస్ట్ పెట్టారు. అందులో "ఒక్క దెబ్బకు రెండు పిట్టలు" అంటూ ఎద్దేవా చేశారు. నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ సందర్శించిన సంగతి తెలిసిందే. అప్పుడే మోదీ రిటైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ పలు ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఆర్?ఎస్?ఎస్? కార్యాలయానికి రాలేదు. అయితే దేశ నాయకత్వంలో మార్పు రావాలని ఆర్ఎస్ఎస్ కోరుకుంటోంది. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని భావిస్తోంది" అని ఆనాడు సంజయ్? రౌత్ వ్యాఖ్యానించారు. అయితే దీన్ని బీజేపీ కొట్టిపారేసింది. కానీ తాజా భగవత్ వ్యాఖ్యలతో మరోసారి ఈ అంశం తెరపైకి వచ్చింది.

### మోదీకి ఆ వెసులుబాటు ఉంటుందా?

బీజేపీలో మోదీ, అమిత్ షా ప్రాబల్యం పెరిగిన తరువాత 75 ఏళ్లకే రిటైర్మెంట్? అనే అంశంపై తెరపైకి వచ్చింది. దీనిని ఆసరాగా చేసుకునే ఎల్?కే అద్వాణీ, వెంకయ్య నాయుడు సహా పార్టీలోని పలువురు కీలక నేతలను చాకచక్యంగా పక్కన పెట్టారు. కానీ యడియూరప్ప విషయంలో ఈ నియమాన్ని పక్కన పెట్టారు. యడియూరప్ప వయస్సు 75 ఏళ్లు దాటినప్పటికీ, రాజకీయ అవసరాల దృష్ట్యా ఆయనను అప్పట్లో కర్ణాటక ముఖ్యమంత్రిగా బీజేపీ కొనసాగించింది. ఇప్పుడు మోదీకి కూడా ఆ వెసులుబాటు కలుగుతుందో, లేదో చూడాలి.

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

## అసెంబ్లీకి కాదు.. జనాల్లోకి రావడం లేదు

శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్లతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇష్టాగోష్టిగా మాట్లాడారు. బీఆర్ఎస్ నేతల మాటలు మితిమీరి పోయాయంటూ మండిపడ్డారు. కర్ణాటక తరహాలో తమ ప్రభుత్వంలో పవర్ షేరింగ్ ఏమి లేదని స్పష్టం చేశారు. అందరం కలిసి టీమ్ వర్క్‌గా చేస్తున్నామని వివరించారు. అయితే రూ. 2 లక్షలు దాటిన వారికి రుణ మాఫీ చేయకూడదన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని ఆయన గుర్తు చేశారు. రేషన్ కార్డు ఆధారంగానే కుటుంబంలో రుణ మాఫీ జరుగుతుందని చెప్పారు. సన్నం బియ్యం పథకం విజయవంతమైందని సంతోషం వ్యక్తం చేశారు. గతంలోగా రేషన్ బియ్యం పక్క దారి పట్టడం లేదని తెలిపారు. మహిళలకు మహాలక్ష్మీ పేరిట చేపట్టిన ఉచిత బస్సు పథకానికి మంచి స్పందన వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. మరో మూడు వేల బస్సులు కొనేందుకు తమ ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని వివరించారు. ఇక ఫోర్త్ సిటీ పనులు జరుగుతున్నాయన్నారు. మూసి సుందరీకరణ తమ ప్రభుత్వం హయంలో పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. గాంధీ ఘాట్ వరకు సుందరీకరణ జరిగి తీరుతుందని ఆయన కుండ బద్దలు కొట్టారు. అందుకు సంబంధించి అన్ని పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు కూడా వస్తుందన్నారు. తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చేది లేదని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జోస్యం చెప్పారు. పాశమైలారంలోని పారిశ్రామిక వాడలో చోటు చేసుకున్న సిగాచి సంస్థలో ప్రమాదంపై ఇప్పటికే ప్రభుత్వం విచారణకు ఆదేశించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ పని తీరు పట్ల ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

## నంద్యాల-ఎర్రగుంట్ల మధ్య రైళ్లు ఎక్కడ?





నంద్యాల-ఎర్రగుంట్ల రైలు మార్గానికి రూ.1,200 కోట్లు వెచ్చించారు. 130 కి.మీ. మేర ఉన్న ఈ మార్గాన్ని తొమ్మిదేళ్ల కిందట ప్రారంభించారు. రోజుకు ఆరు రైళ్లే తిరుగుతున్నాయి. ఇందులో పగటి పూట ఒక ప్యాసింజర్ మాత్రమే నడుస్తుంది. విద్యుత్తు లైన్ అందుబాటులోకి వచ్చినా రైళ్ల రాకపోకలు మాత్రం పెరగకపోవడం గమనార్హం. ఈ మార్గం మధ్యలో మద్దూరు, బనగానపల్లి, కోవెలకుంట్ల, సంజామల, నొస్సం, ఉప్పలపాడు, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు, ఎర్రగుంట్ల రైల్వేస్టేషన్లు ఉన్నాయి. ఒక డెమో రైలు మాత్రమే నంద్యాల జిల్లాలోని అన్ని స్టేషన్లలో ఆగుతుంది. గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ బనగానపల్లిలో, మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్ బనగానపల్లి, కోవెలకుంట్లలో మాత్రమే ఆగుతుంది. సగటున కనీసం 40 మంది ప్రయాణికులు రైలు ఎక్కితే ఆ స్టేషన్‌లో రైలు నిలుస్తుంది. సగటున టిక్కెట్ల రూపంలో రూ.8 వేల ఆదాయం వచ్చే చోట ప్రాంతాల్లో రైలును ఆపుతారు. ఇక నాందేడ్-తిరుపతి మధ్య నడుస్తున్న రైలు నంద్యాలలో ఆగుతుంది. మిగతా ఏ స్టేషన్లలోనూ నిలపడం లేదు. తొలుత రెండు డెమో రైళ్లు- ఒకటి రద్దు : నాందేడ్-తిరుపతి వయా నంద్యాల మీదుగా వారంలో ఒక రోజు రైలు నడుస్తుంది. ఇది శుక్రవారం సాయంత్రం నాందేడ్‌లో బయలుదేరి హైదరాబాద్, చర్లపల్లి, నల్గొండ, మార్కాపురం మీదుగా నంద్యాలకు శనివారం ఉదయం 5.30కు నంద్యాలకు వస్తుంది. తిరుపతికి మధ్యాహ్నం ఉదయం 12.30 గంటలకు వెళ్తుంది. ఇదే రైలు తిరుపతిలో మధ్యాహ్నం 2.30 గంటలకు బయలుదేరి నంద్యాలకు రాత్రి 8 గంటలకు వస్తుంది. ఈ మార్గంలో ఈ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. తొలుత రెండు డెమో రైళ్లు ఉండగా ఒకదానిని రద్దు చేశారు. నడికుడి టూ శ్రీకాళహస్తి- తొలిసారి ప్రయాణికుల రైలు నేడే ప్రారంభం డిమాండ్లు ఇవే : నంద్యాల నుంచి చెన్నై వరకు రైలు ఏర్పాటు చేయాలన్నది ఈ ప్రాంతవాసుల కోరిక. ప్రస్తుతం రేణిగుంట వరకు నడుస్తున్న రైలును చెన్నై వరకు పొడిగించాలన్న డిమాండ్ ఉంది. ఇదే సమయంలో నాందేడ్-తిరుపతి మధ్య వారానికి ఒకసారి నడుస్తున్న రైలును ప్రతిరోజూ నడిపితే అటు హైదరాబాద్‌కు ఇటు నల్గొండ, పల్నాడు ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. విశాఖపట్నం-తిరుపతి మధ్య ప్రస్తుతమున్న రైలును నంద్యాల మీదుగా నడపాలన్న డిమాండ్ ఉంది. తిరుపతి-నంద్యాల మధ్య ఉదయం వేళ ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్ నడిపితే ఉపయోగకరంగా ఉంటుంది. కడప-అరక్కోణం, మైసూరు-రేణిగుంట రైళ్లను నంద్యాల వరకు పొడిగించాలన్న డిమాండ్లు ఉన్నాయి. కాచిగూడ నుంచి కర్నూలు వరకు ప్రతిరోజూ నడుపుతున్న కర్నూలు సిటీ ఎక్స్‌ప్రెస్‌ను నంద్యాల వరకు పొడిగించాలన్న వినతులు వచ్చాయని డీఆర్‌సీ సభ్యుడు జుబేదార్‌బాషా తెలిపారు.

## 'జనాభా' భారం కాదు ఆస్తి - వచ్చే 20 ఏళ్లలో పెనుమార్పులు

మొదటి పేజి తరువాయి

సచివాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సీఎం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దక్షిణాదిలో జనాభా తగ్గుదల వల్ల నియోజకవర్గాల పునర్విభజనలో పార్లమెంట్ సీట్లు కూడా తగ్గుతాయనే చర్చ జరుగుతోందన్నారు. జనాభా ప్రత్యుత్పత్తి రేటులో 1.8 శాతంగా ఉన్న ఏపీ 2.1 శాతానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. వికసిత్ భారత్-2047లక్ష్య సాధనకు జనాభా పెరుగదల ఎంతో కీలకమని చంద్రబాబు అన్నారు. రాబోయే 20 ఏళ్లలో వచ్చే పెనుమార్పులకు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమ్మిళిత వృద్ధే జనాభా పెరుగుదలకు సరైన మార్గమన్న సీఎం జనాభా పెరుగుదలకు మంచి పాలసీని తీసుకొస్తామన్నారు. అభివృద్ధి ఉన్న చోటుకి ప్రజలు వలస వస్తారనటానికి హైదరాబాద్ ఓ ఉదాహరణ అని గుర్తు చేశారు. వారసత్వంగా వచ్చిన కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జనాభా వద్దనుకునే వారు రోజురోజుకు పెరుగుతుండటం మంచిదికాదన్నారు. ఈ సమస్యను అధిగమించాలని పిలుపునిచ్చారు. సరైన ఆదాయం, ఉద్యోగం లేకపోవడం వల్లే చాలామంది పిల్లలు వద్దనుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. విధానాల్లో మార్పులు ద్వారా ఈ సమస్యలను అధిగమించాలని సూచించారు.

**'జనాభా' భారం కాదు ఆస్తి - వచ్చే 20 ఏళ్లలో పెనుమార్పులు : సీఎం చంద్రబాబు**




ఇద్దరు పిల్లలు ఉంటే రూ.12 లక్షలు : యువత ఎక్కువ ఉండే దేశమే అభివృద్ధి చెందుతుందన్న చంద్రబాబు, భారత్?కు యువతే అత్యంత కీలకమని తేల్చిచెప్పారు. ఎక్కువ మంది పిల్లలు ఉంటే కొన్ని దేశాల్లో అద్దె ఇస్తున్నారు, ప్రత్యక్ష నగదు బహుమతి ఇస్తున్నారని గుర్తు చేశారు. పలు దేశాల్లో చైల్డ్ అలవెన్స్ కింద ప్రత్యేక ప్యాకేజీలు ఇస్తున్నారని తెలిపారు. హంగేరిలో పెద్ద కుటుంబాలకు కార్లు ఇస్తున్నారని సీఎం వివరించారు. చైనాలో ఇద్దరు పిల్లలు ఉంటే ప్రభుత్వం రూ.12 లక్షలు ఆర్థిక సాయం చేస్తోందన్నారు. ఏపీలో ఎంతమంది పిల్లలు ఉన్న తల్లికి వందనం కింద ఒక్కొక్కరికీ రూ.15 వేలు ఇస్తున్నామని సీఎం వెల్లడించారు. "1985 జులై 11న మొదటిసారి ఐరాస ప్రపంచ జనాభా దినోత్సవాన్ని నిర్వహించింది. ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా 1985 జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం నిర్వహించారు. గతంలో నేను కుటుంబ నియంత్రణను ప్రోత్సహించా. ఇప్పుడు నేనే జనాభా నిర్వహణ అవసరమని చెబుతున్నా. గతంలో జనాభా ఎక్కువ ఉన్న దేశాలను చులకనగా చూసేవాళ్లు. ఇప్పుడు జనాభా ఎక్కువ ఉన్న దేశాలపై ఆధారపడే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు జనమే ప్రధాన ఆస్తిగా భావించే రోజులు వచ్చాయి. జనాభాను సానుకూల అంశంగా భావించే రోజులు వచ్చాయి. " - నారా చంద్రబాబు, ముఖ్యమంత్రి తెలుగువారు అగ్రస్థానంలో : జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. భారతదేశంలో ఎక్కువ జనాభా ఉండటం మనకు పెద్ద వనరని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యువశక్తి క్షీణించి అభివృద్ధి కూడా తగ్గిపోతోందన్నారు. ఆర్థిక సంస్కరణలు అందిపుచ్చుకున్న తెలుగువారు అగ్రస్థానంలో ఉన్నారని తెలిపారు. దేశమంటే మనుషులు అనే నినాదానికి సార్థకత చేకూరాలని అన్నారు. గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. గతంలో జనాభా నియంత్రణకు ఎక్కువ శ్రద్ధ పెట్టామని గుర్తు చేశారు. వివిధ విధానాలు తగిన ఫలితాలు రానప్పుడు వాటిని సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం - 3 గేట్లు ఎత్తి నీటి విడుదల

శ్రీశైలానికి లక్షా 75 వేల 233 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. మూడు స్పిల్‌వే గేట్లు ఎత్తి 81 వేల 195 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్‌కు సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఔట్‌ఫ్లో లక్షా 70 వేల 347 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల 315 క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 32 వేల 237 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 882.8 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 215.8 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటినిల్వ 203.4 టీఎంసీలుగా ఉంది. శ్రీశైలానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా జూన్‌లోనే వరద ప్రారంభమైంది. జులై మొదటి వారానికి దాదాపు జలాశయం నిండిపోయింది. దీంతో అధికారులు ప్రాజెక్టు గేట్లు ఎత్తుతున్నారు.

**శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం- 3 గేట్లు ఎత్తి నీటి విడుదల**



**శ్రీశైలానికి కొనసాగుతోన్న వరద - గేట్లు ఎత్తేందుకు అధికారుల సన్నాహాలు**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. స్పిల్ వే వద్ద నీటిమట్టం ఎగువన 29.300 మీటర్లు ఉండగా దిగువన 20 మీటర్లకు చేరింది. 48 గేట్ల నుంచి 3,72,732 క్యూసెక్కుల వరద నీటిని స్పిల్ వే ఛానల్ ద్వారా తిరిగి గోదావరి నదిలోకి విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పోలవరం మండలం పట్టిసీమ వద్ద గోదావరిపై నిర్మించిన ఎత్తిపోతల పథకంలోని 22 పంపుల ద్వారా గురువారం 7,700 క్యూసెక్కులు ప్రాజెక్టు కుడికాలువలోకి విడుదల చేసినట్లు పర్యవేక్షణ డీఈ సురేష్ చెప్పారు. గతవారం రోజులుగా పట్టిసీమ పంపుల నుంచి కుడికాలువలోకి 2.1 టీఎంసీలు విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గోదావరికి వరద: మరోవైపు గోదావరికి వరద పెద్ద ఎత్తున వచ్చి చేరుతోంది. మహారాష్ట్రలోని నాసిక్ పరిసరాల్లో కురిసిన వర్షాలకు నీరంతా దిగువకు రావడంతో వరద ప్రవాహం గణనీయంగా పెరుగుతోంది. గురువారం సాయంత్రం 7 గంటలకు భద్రాచలం వద్ద 25.07 అడుగులకు నీటిమట్టం చేరింది. బుధవారం సాయంత్రం 19 అడుగులు ఉన్న వరద 24 గంటల్లో 6 అడుగుల మేర పెరిగింది.

## బిహార్ ఎన్నికలను హైజాక్? చేసేందుకు బీజేపీ ప్లాన్? : రాహుల్ గాంధీ

విమర్శించారు."కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఐదుగురు పెట్టుబడిదారుల కోసం పనిచేస్తుంది. దేశంలోని నిరుపేద ప్రజల కోసం పనిచేయట్లేదు. జల్, జమీన్?, జంగల్? (నీరు, భూమి, అడవి) ఎప్పటికీ గిరిజనులకు సొంతం. అటవీ హక్కు పట్టాలను గిరిజనులకు ఒడిశా ప్రభుత్వం ఇవ్వడం లేదు. పెసా, ట్రైబల్? బిల్లులను గిరిజనుల కోసం కాంగ్రెస్ తీసుకువచ్చింది. వాటిని అమలు చేసి గిరిజనుల భూమి వారికే దక్కేలా చేస్తాం. ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం, గత పాలకులైన బీజేడీ వారిలాగే ఒడిశాను దోచుకుంటుంది."

**రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత**

**మేం ప్రభుత్వ సంస్థల్ని స్థాపిస్తే- బీజేపీ ప్రైవేటు పరం చేస్తోంది: ఖర్గే**

బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజ్యాంగం నుంచి లౌకికవాదం, సామ్యవాద స్ఫూర్తిని తొలగించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో శుక్రవారం నిర్వహించిన 'సంవిధాన్ బచావో' కార్యక్రమంలో పాల్గొన్న ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ నాయకత్వంలో వ్యవస్థలు అతలాకుతలమయ్యాయని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో దేశవ్యాప్తంగా 160 ప్రభుత్వరంగ సంస్థల్ని ఏర్పాటు చేస్తే, బీజేపీ ప్రభుత్వం వాటిలో 23 సంస్థల్ని ప్రైవేటీకరణ చేసిందని దుయ్యబట్టారు. ఎన్డీయే ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం పని చేయడం లేదని, ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతోందని మండిపడ్డారు. "ఇటీవలె గంజాం జిల్లాలో ఇద్దరు దళితులను బీజేపీ నేతలు హింసించారు. మోకాళ్లపై కూర్చోపెట్టి గడ్డి, మురికి నీరు తాగించారు. అలాగే భువనేశ్వర్?లో ఓ ప్రభుత్వ అధికారిపైనా దాడి చేశారు. కాంగ్రెస్? సృష్టించిన ఆస్తులను మోదీ తన మిత్రులకు అమ్ముతున్నారు. ఆయనకు రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమనే ఒకటే ఎంజెండా ఉంది. రాజ్యాంగాన్ని మార్చివేయవచ్చని ఆలోచనతోనే గత లోక్?సభ ఎన్నికల్లో 400 సీట్లు కావాలని ప్రజలను అందుకే అడిగారు. ఒడిశాకు, భువనేశ్వర్?కు బీజేపీ ప్రభుత్వం చేసిందేమి లేదు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ఒడిశాకు అండగా నిలుస్తుంది."



మల్లిఖార్జున ఖర్గే, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు

బీజేపీ ప్రభుత్వం ప్రజల హక్కుల్ని కాలరాస్తోందని మండిపడ్డారు. తమ హక్కుల కోసం దళితులు, ఆదివాసీలు, యువత ఎలా పోరాడాలో తెలుసుకోవాలని పేర్కొన్నారు. పేదలు, గిరిజనుల కోసం 2006లోనే అటవీ హక్కుల చట్టాన్ని కాంగ్రెస్? తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కానీ నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం దీనిని బలహీనం చేస్తుందని ఆరోపించారు. ఒడిశాలోని ప్రభుత్వ అధికారులు, దళితులపై బీజేపీ మద్దతుదారులు దాడులకు దిగుతున్నారని, ఇది సరికాదని ఖర్గే హితవు పలికారు.

## అది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు.. కవర్ పాయింట్ ప్రజెంటేషన్

మొదటి పేజి తరువాయి

299:512 శాశ్వత ఒప్పందం చేసుకున్నారని పదే పదే అబద్దం చెప్పడం సిగ్గుచేటు. తాత్కాలిక నీటి వినియోగం, నీటి పంపకానికి తేడా తల్వకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. నీటి వినియోగం కేఆర్ఎంబీ చేస్తుంది, నీటి పంపకం ట్రిబ్యునల్ చేస్తుంది. నీటి వినియోగం ఆ ఏడాదికి మాత్రమే పరిమితం, నీటి పంపకం శాశ్వతమైంది. శాశ్వతంగా పంపిణీకి సంతకాలు పెట్టామని చెప్పడం పచ్చి అబద్ధం అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

సెక్షన్ 3 సాధించింది కేసీఆర్..

ఉమ్మడి ఏపీలో నాటి కాంగ్రెస్ పాలకులు ఇదే జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వంటి చేతగాని నాయకుల వల్ల, పెదవులు మూసుకోవడం వల్ల 299 మనకు కేటాయించడం జరిగింది. ఆనాడు కిరణ్ కుమార్ రెడ్డి శాసన సభలో ప్రవేశపెట్టారు, అది శాసన సభ రికార్డుల్లో కూడా ఉంది. ఆనాటి కాంగ్రెస్ జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీకి ఇచ్చిన నివేదికలోనూ గోదావరిలో 968, కృష్ణాలో 299 టిఎంసీలు కేటాయించిన విషయం చెప్పారు. గోదావరిలో 968 టీఎంసీలు ఇచ్చింది కాంగ్రెస్ అని గొప్పలు చెబుతున్న రేవంత్ రెడ్డి, కృష్ణాలో 299 ఇచ్చి అన్యాయం చేసిన విషయం ఎందుకు దాచి పెడుతున్నావు. పదో తరగతి పిల్లవాడిని అడిగినా చెబుతారు.. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే, సెక్షన్ 3 కోసం కేసీఆర్ ఎందుకు అడుగుతారు. నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా కృష్ణా నదిలో పున: పంపిణీ చేయాలని ఎందుకు అడిగారు. రాష్ట్రం ఏర్పడిన 42వ రోజునే ఢిల్లీలో సెక్షన్ 3 కింద నీళ్ళు పంపిణీ చేయండి, 299 ఇచ్చి అన్యాయం చేసారు, 68శాతం నదీ పరివాహక ప్రాంతం ఆధారంగా నీటి వాటా ఇవ్వాలని కేసీఆర్ అడిగారు. సెక్షన్ 3 కోసం కేసీఆర్ ఉమా భారతిని కలిసారు, నితిన్ గడ్కరి, షెకావత్ , ప్రధానిని కలిసారు. సుప్రీం కోర్టు గడప తొక్కి, నిర్విరామ పోరాటం చేసి సెక్షన్ 3 సాధించింది కేసీఆర్ అని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

### ట్రిబ్యునల్ సాధించింది కేసీఆరే

నీటి పంపకం అనేది ట్రిబ్యునల్ చేస్తది, ఆ ట్రిబ్యునల్ సాధించింది కేసీఆరే రేవంత్ రెడ్డి గారూ.. ఈరోజు మనకు 763 టీఎంసీల కోసం న్యాయవాదులు, ఇరిగేషన్ శాఖ పోరాటం చేస్తున్నది. దానిపై దృష్టి పెట్టండి. ఇదే రేవంత్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు అయ్యింది. 299



టీఎంసీలు చాలని 2025లో ఉత్తమ్, రేవంత్ సంతకాలు పెట్టుకొని వచ్చారు. 299 టీఎంసీలకు మీరెందుకు సంతకాలు పెట్టారు? అని హరీశ్‌రావు నిలదీశారు.

### వెటకారం వదిలి తెలంగాణకు ఉపకారం చేసే మంచి బుద్ధితో నడుచుకో

కొద్ది నెలల్లో కృష్ణాలో మంచి వాటా రాబోతున్నది. అహంకారం, వెటకారం వదిలి తెలంగాణకు ఉపకారం చేసే మంచి బుద్ధితో నడుచుకో రేవంత్ రెడ్డి. అజ్ఞానం అని రేవంత్ ను బాధతో అంటున్న. గోదావరిలో 1000, కృష్ణాలో 500 ఇచ్చి ఎన్ని నీళ్లన్నా తీసుకుపో అని చంద్రబాబుకు రేవంత్ ఆఫర్ ఇచ్చిండు. ఇది అజ్ఞానం కాదా. గోదావరిలో మన వాటా 1000 కాదు, 2918 కావాలని కేసీఆర్ అడిగారు. ఇదే విషయం బయట పెడితే నాలుక కరుచుకున్నరు. అజ్ఞానాన్ని సవరించుకునే ప్రయత్నం చేసిండు. రేవంత్ రెడ్డి మాత్రమే కాదు ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అజ్ఞానిలా మాట్లాడుతున్నారు. నీటిపారుదల శాఖ మంత్రిగా ఉండి మన నీటి హక్కుల గురించి తెలవక పోవడం బాధాకరం. కృష్ణాలో ఒకవైపు 763 టీఎంసీల కోసం పోరాటం చేస్తుంటే, ఉత్తమ్ మొన్న 573 టీఎంసీలు చాలు అని అన్నడు. రేవంత్, ఉత్తం మాటలు రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలి పెట్టు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### బేసిన్ల గురించి తెల్వని ఆయన సీఎం.. బేసిక్స్ తెల్వని ఆయన నీటి పారుదల శాఖ మంత్రి

చంద్రబాబు చెప్పినట్లు పని చేస్తున్నరా, రాష్ట్రం కోసం పని చేస్తున్నరా..? గోదావరి, కృష్ణాలో 1000, 500 టీఎంసీలు చాలు అనడం అజ్ఞానంతో మాట్లాడిన మాటలు. బాగా చదువుకొని, ఇంజినీర్లతో మాట్లాడి తెలుసుకొండి. బేసిన్ల గురించి తెల్వని ఆయన సీఎం అయ్యిండు, బేసిక్స్ తెల్వని ఆయన నీటి పారుదల శాఖ మంత్రి అయ్యిండు. నేనే వాదనలు వినిపించిన అనే ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ మాత్రం తెల్వదా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# సంపాదకీయం

## ఈ శతాబ్ద ఆధిపత్యం ఎవరిది

కాల విభజనలేని పరిస్థితిని ఊహించలేం. శకం, యుగం, శతాబ్దం, దశాబ్దం అంటూ ఎన్నో విభజనలు పెట్టుకుని ప్రగతినీ క్షీణతనీ మదింపు వేసుకుని ఆశనిరాశల్లో కొట్లాడటం అన్ని కాలాల్లోనూ ఉంది. 20వ శతాబ్దం దీనికి అతీతం కాదు. దాన్ని విప్లవాత్మకమైందిగా, యుద్ధ బీభత్సమైందిగా, పర్యావరణ వినాశనకరమైందిగా పేర్కొంటూ ఎన్నో వ్యాఖ్యానాలూ వచ్చాయి. వాటితోపాటు శతాబ్ది, దశాబ్ది ఆధిక్యతలనూ కొన్ని దేశాలకు ఆపాదించటమూ జరిగింది. కిందటి శతాబ్దం అమెరికాదేనంటూ పేర్కొనటం అలాంటిదే. ఆ సూత్రీకరణలో నిజం లేకపోలేదు! శాస్త్ర, సాంకేతిక, ఆర్థిక, సైనిక, రాజకీయ శక్తిగా అమెరికాకు సాటిరాగల దేశం 20వ శతాబ్దంలో ఏదీ లేదు. ఆ ఘనతను అమెరికాకు ఆపాదించటంలో పెద్దగా భిన్నాభిప్రాయాలు వ్యక్తంకాలేదు. ఒక శతాబ్దం పాటు ఒక దేశం తిరుగులేని శక్తిగా ఉండటం సాధారణ విషయం కాదు. ప్రజాస్వామ్యం, స్వయంపాలన, సమానత్వం కోసం ఎన్నో రూపాల్లో, ఎన్నో దేశాల్లో ప్రజలు నినదించి ఉద్యమించిన శతాబ్దంలో దాన్ని సాధించటమే ఒక విశేషం! కీలక రంగాల్లో ఆ ఆధిక్యత అగ్రరాజ్య హోదానీ అమెరికాకు కట్టబెట్టింది. సోవియట్ యూనియన్ కొంతకాలం సైనికశక్తిపరంగా అమెరికాకు బలమైన సవాల్ విసిరినా ఆర్థిక, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దీటైన పోటీని ఇవ్వలేకపోయింది. అందుకే 20వ శతాబ్దం అమెరికాదేనన్న భావనపై పెద్దగా వివాదం నెలకొనలేదు. ఇప్పుడు ఆ పరిస్థితి వేగంగా మారిపోతోంది. 21వ శతాబ్దంలో అమెరికాకు అగ్రతాంబూలం ఇచ్చే పరిస్థితి రోజురోజుకీ తరిగిపోతోంది. ఒకనాటి బ్రిటన్ పరిస్థితే అమెరికాకు 2050 నాటికి ఎదురవుతుందన్న అంచనాలు పెరుగుతున్నాయి. మరోవైపు ఆసియాదే 21వ శతాబ్దం అన్న భావన బలం పుంజుకుంటోంది. డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలో అమెరికా ప్రతిచర్యనూ సందిగ్ధ దృష్టితో చూడటం దేశదేశాలకు అలవాటైపోతోంది. అగ్రరాజ్య అధ్యక్షుడి వ్యవహారశైలిపై దేశాధినేతలు లోలోపల రగిలిపోవటం అంతర్జాతీయ వ్యవహారాల్లో ఎప్పుడూ చూడని పరిణామం. అమెరికా ఆధిపత్యానికి గండిపడుతున్న దృశ్యం మూడు విషయాలను పరిశీలిస్తే స్పష్టంగా అర్థమవుతుంది. ఆర్థికాభివృద్ధి ఆశించిన స్థాయిలో వేగం పుంజుకోవటం లేదు. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఒకటి రెండేళ్లు మినహా పరిస్థితి ఏ మాత్రం మెరుగుపడలేదు. స్థూలదేశీయ ఉత్పత్తి (జీడీపీ) 1990 నుంచి సగటున 2.40శాతం దాటలేదు. అదే కాలంలో చైనా సగటు జీడీపీ 8.74శాతం ఉంది. ఖర్చులకు అనుగుణంగా పన్ను ఆదాయాన్ని పెంచుకోలేని దుస్థితిలో అమెరికా పడిపోయింది. ప్రపంచ దేశాలకు లోటు బడ్జెట్‌ల గురించీ అప్పుల కట్టడి గురించీ నిత్యమూ పాఠాలు వినిపించిన అమెరికా ఈ రెండు విషయాల్లో క్రమేపీ సంక్షోభ స్థితిలోకి వెళుతోందనే ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. 2024 ఫెడరల్ బడ్జెట్‌లో 6.75 ట్రిలియన్ డాలర్లను ఖర్చుపెట్టాలని ప్రతిపాదిస్తే వచ్చే ఆదాయాన్ని 4.92 ట్రిలియన్ డాలర్లుగా చూపించారు. ఈ లోటును భర్తీ చేసుకోటానికి అప్పులు తప్ప మరోమార్గం లేదు. ఇప్పటికే అమెరికా అప్పులు 37 ట్రిలియన్ డాలర్లకు చేరాయి. ట్రంప్ మానసపుత్రికగా చెప్పుకొనే 'బిగ్ బ్యూటిఫుల్ బడ్జెట్ బిల్' చట్టంతో అవి 40 ట్రిలియన్ డాలర్లకు పెరుగుతాయి. జీడీపీతో పోల్చితే అప్పులు 133 శాతానికి చేరుకుంటాయి. అప్పులపై చెల్లింపులే వచ్చే 10 ఏళ్లల్లో 13.8 ట్రిలియన్ డాలర్లకు పైగా ఉంటాయి. 2024 బడ్జెట్‌లో వీటి కోసం 14.06 శాతం నిధులను ప్రతిపాదించారు. అప్పుల భారం తీవ్రంగా ఉన్నా పన్ను రాయితీలను మరింతగా పెంచుతున్నారు. ఆదాయ అసమానతలను ఇవి తగ్గిస్తున్నాయా? అంటే అదీలేదు. 1980ల నుంచీ సంపద, ఆదాయాల్లో అసమానతలు విపరీతంగా పెరిగిన దేశాల్లో అమెరికా ఒకటి. పన్ను రాయితీలన్నీ అధికాదాయం కలిగిన 10 శాతం జనాభాకే లబ్ధిని చేకూర్చుతున్నాయి. 2017లో ట్రంప్ ప్రవేశపెట్టిన పన్నురాయితీలు ఈ డిసెంబరుతో ముగిసిపోతాయి. వాటిని కొనసాగించటానికే ప్రధానంగా కొత్త చట్టాన్ని ఆమోదించారు. ఆరోగ్య, ఆహార సబ్సిడీల్లో కోతలు విధించి రక్షణ బడ్జెట్‌కు అదనంగా 150 బిలియన్ డాలర్లను ఇస్తున్నారు. శుద్ధ ఇంధనంపై రాయితీలను తగ్గించారు. రిపబ్లికన్ పార్టీ దృష్టిలో పర్యావరణ విధ్వంసానికి విలువ ఉండదు. అసలు విధ్వంసం జరుగుతున్న విషయాన్నే అంగీకరించని సందర్భాలు ఎక్కువ. ప్రగతి వ్యతిరేకులు మాత్రమే విధ్వంసం గురించి మాట్లాడతారని రిపబ్లికన్ నేతలు ఎద్దేవా చేస్తారు. వలసల నియంత్రణకు బడ్జెట్‌ను విపరీతంగా పెంచారు. వచ్చే అయిదేళ్లలో 100 బిలియన్ డాలర్లను ఇందుకోసం ఖర్చుపెడతారు. ప్రస్తుతం ఏటా 8 బిలియన్లు ఉన్న ఖర్చు 20 బిలియన్లకు పెరుగుతుంది. అంటే విదేశీ విద్యార్థులు, ఉద్యోగార్థులతో పాటు అక్రమంగా అమెరికాలో ప్రవేశించేవారిపై తనిఖీలు, వెనక్కి పంపటాలు ఎక్కువవుతాయి. లోటు బడ్జెట్‌ను తగ్గించటానికి ధనికుల నుంచి అధిక పన్నులను వసూలుచేసే వెసులుబాటు ఉన్నా దాన్ని కాదనుకుని అనుచితంగా వాణిజ్య యుద్ధాలను ప్రకటించి అన్ని దేశాల్లో ఆగ్రహాన్ని రేకెత్తించటం ఇంతలా ఎప్పుడూ జరగలేదు. 1990ల నుంచి సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులతో మంచి ఉద్యోగాలు ఉన్నత చదువులు ఉన్నవారికే పరిమితం అవుతున్నాయి. కృత్రిమమేధతో అదింకా ఉధృతం అవుతోంది. సంపదను సృష్టించే రంగాల్లో ఉద్యోగ కల్పన తగ్గుముఖం పడుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దటానికి కొత్త విధానాలు చేపట్టే దిశగా అమెరికాలో అడుగులు పడటం లేదు. అందినంత మేర అప్పులు చేయటం, భారీలోటు బడ్జెట్లతో బండినెట్టుకు రావటమే విధానమై పోయింది. ఆర్థికాభివృద్ధి వేగం పుంజుకోక పోవటానికి విపరీత ఆదాయ అసమానతలు ప్రధాన కారణంగా పేర్కొంటూ ఎన్నో అధ్యయనాలు

## చిత్తశుద్ధి లేని నిషేధం!




రాజ్యాంగంలోని మూడు వ్యవస్థల తాలూకు సమస్త యంత్రాంగం కొలువు తీరిన దేశ రాజధాని ఢిల్లీలో ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యం మన విధాన నిర్ణేతల వైఫల్యాలకు నిదర్శనం. ఈ నెల 1 నుంచి కాలం చెల్లిన వాహనాలను రోడ్లపై తిరగనివ్వబోమని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ (సీఏక్యూఎం) ఉత్తర్వులిచ్చింది. డీజిల్ వాహనాలు పదేళ్లకు మించి తిరుగుతున్నా, పెట్రోల్ వాహనాలు పదిహేనేళ్లకు మించి వినియోగిస్తున్నా వాటికి బంకుల్లో ఇంధన విక్రయాన్ని కమిషన్ నిషేధించింది. మొదట దీన్ని ఢిల్లీలో అమలుచేసి, దశలవారీగా జాతీయ రాజధాని ప్రాంతం(ఎన్‌సీఆర్) అంతటికీ విస్తరిస్తామని తెలిపింది. అందుకనుగుణంగా ఈ నెల 1న చర్యలు మొదలయ్యాయి కూడా. తొలిరోజు కాలం చెల్లిన 80 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 450 వాహనాలకు పెట్రోల్, డీజిల్ అమ్మకాలను నిరాకరించారు. అసలు ఆ బాపతు వాహనాలు బంకుల్లో ప్రవేశించిన క్షణాల్లోనే 'మీది కాలం చెల్లిన వాహనం. ఇక్కడ ఇంధన విక్రయాలు జరపరు' అంటూ మైకులు ఉరమటంతో జనం విస్తుపోయారు. కానీ రెండో రోజుకల్లా నిషేధం నీరుగారింది. కేవలం ఏడంటే ఏడే వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మూడోరోజుకల్లా అదీ లేదు. మొదటి రెండు రోజులూ నిషేధం అమలు చేసినా ఇప్పటికీ చాలామంది వాహన యజమానులకు దానిపై అవగాహన లేదంటే ప్రభుత్వ ప్రచారం ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. నిబంధన అమలును నిలిపేయాలని ఢిల్లీలోని బీజేపీ ప్రభుత్వం సీఏక్యూఎంను కోరటంతో అది అంగీకరించింది. వచ్చే నవంబర్ 1 నుంచి ఈ నిషేధం అమలవుతుందని తాజాగా ప్రకటించింది. ఎన్నేళ్ల నుంచి వాహనం వాడుతున్నారో తేల్చటానికి అనువైన డిజిటల్ ఆధారిత కెమెరాలు, సెన్సర్లు, స్పీకర్లు చాలాచోట్ల సరిగా లేవనీ, అందువల్లే ఈ వాయిదా అత్యవసరమనీ సీఏక్యూఎంకు రాసిన లేఖలో ప్రభుత్వం తెలిపింది. ఢిల్లీ కాలుష్యానికి కేవలం కాలం చెల్లిన వాహనాలే కారణమా... కాలుష్యంలో వాటి వాటాయే అధికమా అని ప్రశ్నిస్తున్నవారు లేకపోలేదు. ఆ విచికిత్స మాట అటుంచి, ఏ చట్టమైనా మన దేశంలో ఎలా విఫలమవుతుందో చెప్పటానికి కేవలం ఈ రెండు రోజుల నిషేధమే రుజువు. నిషేధం మొదలయ్యాక పెద్దయెత్తున నిరసనలు పెల్లుబికాయి. ఇక చేసేది లేక ఆదరా బాదరాగా ఢిల్లీ ప్రభుత్వం సీఏక్యూఎంను ఆశ్రయించటం, అది వెంటనే అంగీకరించటం పూర్తయింది. కాలం చెల్లిన వాహనాలను నిలిపేయాలన్నది ఇప్పటి ఆలోచన కాదు. 2018లో సుప్రీంకోర్టే ఒక తీర్పులో ఈ సూచన చేసింది. దాన్ని అమలు చేస్తామని అప్పటి ప్రభుత్వం హామీ ఇచ్చింది. అధికారిక అంచనా ప్రకారం, ఢిల్లీలో కాలం చెల్లిన వాహనాల సంఖ్య 60 లక్షలు! ఢిల్లీలోని అయిదు ప్రాంతాలు%-% గురుగ్రాం, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతంబుద్ధ నగర్, సోనిపట్‌లలో వాహనాల తాకిడి అధికమని ఆ అంచనా చెబుతోంది. రాజధాని నగరంలో వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి ఇంతవరకూ అమలు చేసిన ఏ విధా నమూ విజయవంతమైన దాఖలా కనబడలేదు సరిగదా... మొన్న మార్చిలో విడుదలైన గత ఏడాది ప్రపంచ వాయు కాలుష్య నివేదిక ప్రపంచంలోని కాలుష్య నగరాల్లో ఢిల్లీది రెండో స్థానమని ప్రకటించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన మార్గదర్శకాల ఆధారంగా రూపొందిన ఈ నివేదిక ఢిల్లీ వాతావరణంలో సాధారణ స్థాయికన్నా 21 రెట్లు అధికంగా సూక్ష్మ ధూళి కణాలున్నాయని తేల్చింది. ఇంకా విషాదమేమంటే, అంతకు ముందు ఏడాది కన్నా 2024లో ఈ కాలుష్యం 6 శాతం పెరిగింది. ఢిల్లీలో సాధారణంగా ప్రతి యేటా నవంబర్ నెలకల్లా వాయు కాలుష్యం గురించిన చర్చ మొదలవుతుంది. అప్పటికల్లా శీతగాలుల తాకిడి మొదలై వాతావరణంలో కాలుష్యం నిలకడగా ఉండిపోతుంది. ఈసారి రెండు రోజుల నిషేధం ప్రహసనం వల్ల ముందే ఆ చర్చ ప్రారంభమైంది. ఏ విధానమైనా అమలు చేసేముందు దాని అమలుకు సంబంధించిన మౌలిక సదుపాయా లెలా ఉన్నాయో ప్రభుత్వాలు సమీక్షించుకోవాలి. ఒక్క మానెసర్ ప్రాంతంలోని ఒక కేంద్రం తప్ప ఢిల్లీ మొత్తంలో ఎక్కడా ప్రామాణికమైన కేంద్రాలు లేవని నిపుణులు చెబుతున్నారు. కేవలం ప్రైవేటు కార్లకే నిబంధనలు వర్తిస్తాయన్నట్టు రవాణా విభాగం ప్రవర్తించింది. ప్రజారవాణా బస్సులు మొదలుకొని వాణిజ్య వాహనాల వరకూ అనేకం ఢిల్లీ కాలుష్యాన్ని అపారంగా పెంచుతున్నాయి. తాజా నిషేధం వాటి జోలికి పోలేదు. ఇక కాలుష్యంలో టూవీలర్‌ల వాటా దాదాపు 25 శాతం. అసలు వాహనం మోడల్‌ని బట్టి దాన్ని కాలం చెల్లిన వాహనంగా వర్గీకరించటం అశాస్త్రీయం. వాహనాన్ని అరుదుగా వాడేవారుండొచ్చు, అతి జాగ్రత్తలు తీసుకునే వారుండొచ్చు. అటువంటివి కాలం చెల్లినవి ఎలా అవుతాయి? వాహనం సాంకేతికంగా తగిన ఫిట్‌నెస్ కలిగివుందా లేదా అనేది చూస్తే వేరుగా వుండేది. అన్నిటికన్నా ముఖ్యం %-% ప్రజారవాణా వ్యవస్థను మెరుగుపర్చటం, నగరంలోని నలు మూలలకూ అన్ని సమయాల్లో విస్తృతంగా బస్సు సదుపాయం కల్పించటం. బస్సు కోసం రోడ్లపై గంటల తరబడి నిరీక్షించాల్సిన అవసరం లేకపోతే ఎవరైనా తడిసి మోపెడయ్యే సొంత వాహనం కోసం ఎందుకు ఎగబడతారు? వాహనాలు నానాటికీ పెరుగుతున్నాయంటే అది పాలకుల వైఫల్య పర్యవసానం. ఆ సంగతలా ఉంచి అసలు కాలం చెల్లిన వాహనాలను ఏం చేయదల్చుకున్నారు? వాటిని వదిలించుకోవటానికి ఏం ఆలోచించారు? సమస్యలు ఇన్నివున్నప్పుడు ఈ మొక్కుబడి నిషేధాల వల్ల ప్రయోజనం ఏమిటి?

## నాటి అవలక్షణాలే నేటి కాంగ్రెస్ సొంతం!



తెలంగాణ అవతరణలో కీలక పాత్రధారి బీఆర్ఎస్ (టీఆర్ఎస్)తో రెండు జాతీయపక్షాలైన కాంగ్రెస్, బీజేపీ ఇప్పుడు ఏక కాలంలో కలబడుతున్నాయి. కాంగ్రెస్ పేరుకే జాతీయ పార్టీ కానీ, ప్రస్తుతం కొన్ని రాష్ట్రాలకే పరిమితమై ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణలో అధికార పగ్గాలు చేతికి రాగానే స్వస్వరూప జ్ఞానాన్ని కోల్పోయి భ్రమాజనిత లోకంలో బతుకుతున్నది. రెండో జాతీయపక్షమైన బీజేపీ కేంద్రంలో 11 ఏండ్లకు పైగా పాలన కొనసాగిస్తూ దక్షిణాదిన రెండో రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి అడ్డగోలు దూకుడు రాజకీయాలకు తెరతీస్తున్నది. ఈ క్రమంలో ఈ రెండు జాతీయపక్షాలూ బీఆర్ఎస్‌పై అప్రజాస్వామిక రీతిలో పాలనాపరమైన ప్రకటనల 'దాడుల'కు తెగబడుతున్నాయి. ఉమ్మడి ఏపీలో 1983, 1985 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాలు మూటగట్టుకున్న కాంగ్రెస్ 1989 డిసెంబర్ ఎన్నికల తర్వాత పాలకపక్షంగా అవతరించింది. గద్దెనెక్కిన తర్వాత చేసిన తప్పిదాలు పదేండ్లు కాంగ్రెస్‌ను అధికారానికి దూరం చేశాయి. ఇదిలా ఉంటే, తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాజయం పాలైంది. తెలంగాణ సాధన కోసం పుట్టిన టీఆర్ఎస్ చేతిలో చావుదెబ్బ తిన్నది. 2023 ఆఖరిలో బొటాబొటి మెజారిటీతో తెలంగాణలో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్. 1989-94 మధ్య అవిభక్త ఏపీలో పాలకపక్షంగా హస్తం పార్టీ ఎన్ని ప్రజా వ్యతిరేక, అప్రజాస్వామిక పోకడలు ప్రదర్శించిందో ఇప్పుడు తెలంగాణలో అదే పార్టీ అంతకన్నా ఎక్కువ అవలక్షణాలతో పరిపాలన సాగిస్తున్నది. కొత్త పథకాలు, ప్రజా ప్రయోజన ప్రణాళికల్లేని కాంగ్రెస్ సర్కారు%ౌ% 2023 డిసెంబర్ శాసనసభ ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలు పూర్తిగా అమలుచేసే కార్యక్రమం జోలికి పోవడం లేదు. రాజధానిలో అక్రమ నిర్మాణాలు జరిగాయంటూ 'హైడ్రా' అనే సాధనంతో ఇండ్లు కూలగొట్టింది. జనాన్ని ప్రధాన సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికి సినీ నటుడు అల్లు అర్జున్ అరెస్టు వంటి చర్యలను చాలానే తీసుకున్నది. ఇలాంటి ఏకపక్ష ప్రభుత్వ నిర్ణయాలపై రాష్ట్ర హైకోర్టు తరచూ మందలిస్తున్నా సర్కారుకు చీమ కుట్టినట్టయినా లేదు. తెలంగాణ సాధనే లక్ష్యంగా పుట్టిన టీఆర్ఎస్ 2014 అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి అధికారంలోకి వచ్చింది. ఉద్యోగాలు, సాగు నీరు, తాగు నీరు వంటి మౌలిక ప్రజా అవసరాలు తీర్చడానికి గద్దెనెక్కిన వెంటనే నడుంబిగించి కొత్త పథకాలు రూపొందించింది. ఈ క్రమంలోనే జనం నీటి అవసరాలు తీర్చడానికి మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి వినూత్న కార్యక్రమాలతో ముందుకువచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో ఊహించడానికే సాహసం చేయని ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలు ఎన్నింటినో కేసీఆర్ ప్రభుత్వం అమలుచేసి చూపించింది. ఈ పథకాల ప్రయోజనాలు వెంటనే తెలంగాణ పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందాయి. ఫలితంగా, 2018 రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-టీడీపీ కూటమిని టీఆర్ఎస్ భారీ మెజారిటీతో ఓడించింది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు వంటి అనేక కొత్త సాగునీటి పథకాలు తెలంగాణలో లక్షలాది ఎకరాల వరిసాగుకు దోహదం చేశాయి. అయితే, ఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణంలోని చిన్న చిన్న లోపాల ఆధారంగా లబ్ధి పొందడం ఒక్కటే ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు లక్ష్యంగా కనిపిస్తున్నది. అలాగే, గత ప్రభుత్వ హయాంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు మాట్లాడుకున్న అనేక కీలక విషయాలు వినడానికి భారీస్థాయిలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందనే ఆరోపణల్ని కూడా కాంగ్రెస్ సర్కారు కేవలం రాజకీయ లబ్ధి పొందడానికి వాడుకునే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నది. ఏ రాష్ట్రంలోనైనా అసెంబ్లీ ఎన్నికల్లో మొదటిసారి గెలిచి అధికారంలోకి వచ్చే ఏ జాతీయ లేదా ప్రాంతీయపక్షమైనా అవకాశం ఉంటే అన్నిరకాల స్థానిక సంస్థల ఎన్నికలు జరిపించడానికి వెంటనే సిద్ధమౌతుంది. అయితే, 2023 డిసెంబర్ ఆరంభంలో గద్దెనెక్కిన రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పుడు 17 నెలల తర్వాత కూడా స్థానికసంస్థల ఎన్నికలు జరిపించడానికి వెనుకాడుతున్నది. పూర్వ పాలకపక్షంపై ఆరోపణలు, విచారణల పేరుతో కాంగ్రెస్ సర్కార్ కాలయాపన చేస్తున్నది. ఎన్నికల్లో పాలకపక్షాలను గెలిపించేది ఆయా ప్రభుత్వాల విధానాలు, ప్రజలకు మేలుచేసే పథకాలనేది విస్తృత జనాభిప్రాయం. అయితే, మొన్న హైదరాబాద్‌లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ, టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశాల్లో సీఎం రేవంత్ చేసిన ప్రసంగం అందుకు విరుద్ధంగా ఉన్నది. ముఖ్యమంత్రి సహా కాంగ్రెస్ నాయకుల మాటలు, గత 18 నెలల ప్రభుత్వ పాలన పరిశీలిస్తే ఉమ్మడి ఏపీలో 1989-94 మధ్య సాగిన కాంగ్రెస్ సర్కార్ల అడ్డగోలు పాలన గుర్తుకొస్తున్నది. ఆ ఐదేండ్ల పాలనే కాంగ్రెస్‌ను దశాబ్దం పాటు అధికారానికి దూరం చేసింది. ఇప్పుడు 30 ఏండ్ల తర్వాత అప్పటి ఫలితాలే 2028 డిసెంబర్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో పునరావృతమయ్యేట్లు కనిపిస్తున్నాయి.

## కొల్హాపురి చెప్పుల 'చోరీ'




ఇటాలియన్ ఫ్యాషన్ దిగ్గజం ప్రాడాకు వేరొకరి నమూనాలను కాపీ కొట్టడం తప్పని తెలియదనుకోలేం. సౌందర్య ఉపకరణాలు, బ్యాగులు, పాదరక్షలకు సంబంధించి దాని జేబులో 369 పేటెంట్లు ఉన్నాయి. అందులో 269 ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్నాయి. వీటిలో కొన్ని ప్రత్యేకంగా ఇలాంటి వస్తువుల రూపకల్పన, నిర్మాణానికి సంబంధించినవే. బూట్ల నమూనాలు, డిజైన్‌లు కూడా అందులో భాగమే. అందులో ఏ ఒక్క దానిని ఇతరులు కాపీ కొట్టినా కోర్టుకు ఈడ్చి పరిహారం రాబడుతుంది. కానీ, ఇప్పుడు ఈ బిలియన్ డాలర్ల బహుళజాతి సంస్థ మన దేశంలోని సుప్రసిద్ధ కొల్హాపురి చెప్పుల నమూనాను దొంగిలించి అడ్డంగా దొరికిపోవడం చిత్రాతి చిత్రం. కొల్హాపురి చెప్పులు సున్నితమైన నగిషీలు, అల్లికలు, రంధ్రాలు, గోండాలతో ప్రత్యేకమైన డిజైన్‌తో ఆకట్టుకుంటాయి. సంప్రదాయిక, ఆధునిక దుస్తులు రెండింటికీ నప్పడంతో వీటికి దేశ, విదేశాల్లో డిమాండ్ బాగా ఉంది. ఈ డిమాండ్‌ను ప్రాడా క్యాష్ చేసుకోవాలని చూసింది. ప్రాడా సాండల్స్ పేరిట అమ్ముతున్న కొల్హాపురి కాపీల ధర సుమారు లక్ష రూపాయలు కాగా, అసలైన కొల్హాపురి చెప్పులను మన దేశంలో సుమారు వెయ్యి రూపాయలకు అమ్ముతున్నారు. ఈ నేపథ్యంలో ప్రాడా వార్షిక ఆదాయం 2024లో 48,400 కోట్ల డాలర్లు, అంటే మన కరెన్సీలో రూ.41 లక్షల కోట్లకు పైగా ఉండటంలో వింతేముంది? మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లోని కొన్ని జిల్లాలోని చర్మకారులు తరతరాలుగా వీటిని తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. కానీ, సమస్య ఏమిటంటే వీటిపై వారికి ఎలాంటి పేటెంటు లేదు. 2019లో భౌగోళిక సూచిక (జీఐ ట్యాగ్) కొల్హాపురి చెప్పులకు లభించింది. ఈ చెప్పుల విశిష్టమైన డిజైన్‌ను కొంచెం అటూఇటూ చేసి ప్రాడా మార్కెట్ చేస్తున్నది. ఇటీవల జరిగిన ప్యారిస్ ఫ్యాషన్ వీక్‌లో ఈ డిజైన్‌ను ప్రదర్శించడంతో దుమారం చెలరేగింది. వాటి మూలం ఇండియాలో ఉన్నదని గాని, వాటిని కొల్హాపురి చెప్పులు అంటారని గాని ప్రాడా వెల్లడించకపోవడం సరికాదని ఫ్యాషన్ నిపుణులు అంటున్నారు. ప్రాడా చర్యపై నెటిజన్లు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. కాపీ కొట్టకూడదనే వ్యాపార నీతి ఎదుటివారికే తప్ప తనకు కాదని ప్రాడా అనుకుంటున్నదా? మహారాష్ట్ర వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ చాంబర్ అధికారికంగా నిరసన తెలిపిన తర్వాత ప్రాడా ఈ నమూనాల మూలాలు ఇండియాలో ఉన్నాయని, శతాబ్దాలుగా భారతీయ చర్మకారులు వీటిని తయారు చేస్తున్నారని ఓ మొక్కుబడి వివరణ అయితే ఇచ్చింది. కానీ, దాంతో వివాదం చల్లారలేదు. ఫ్యాషన్, సినీ రంగ ప్రముఖులు సోషల్ మీడియాలో ప్రాడాపై ప్రత్యక్షంగా, పరోక్షంగా విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. ఫ్యాషన్ ప్రపంచంలో నమూనాపై యాజమాన్యం ఎవరిదనేది కీలక అంశంగా ఉండటమే అందుకు కారణం. ఈ కారణంగా వివాదాలు కోర్టుల దాకా వెళ్తాయి. బిర్కెన్‌స్టాక్స్ అనే జర్మనీ కంపెనీ తాను తయారు చేసే బూట్ల నమూనాను ఇండియాలో కాపీ కొట్టారంటూ ఢిల్లీ హైకోర్టులో వేసిన కేసు ఇందుకు ఓ ఉదాహరణ. ఈ కేసు పర్యవసానంగా ఢిల్లీ, ఆగ్రాల్లోని పాదరక్షల తయారీదారులు సమస్యలు ఎదుర్కొన్నారు. ఇప్పుడు ప్రాడా వ్యవహారంలో సీన్ రివర్స్ అయింది. ఓ బహుళజాతి సంస్థ బక్కపేదోళ్ల డిజైన్‌ను కాపీ కొట్టి దర్జాగా ఫ్యాషన్ షోలో పెట్టింది. కాపీరాయుళ్ల వేటకు బిర్కెన్ స్టాక్స్ బయల్దేరితే, ప్రాడా మాత్రం తనే కాపీ కొట్టి వివాదాల సుడిలో చిక్కుకున్నది. అదీ తేడా. నష్టనివారణ చర్యల్లో భాగంగా భారతీయ కార్మికుల సేవలనూ వినియోగించుకుంటామని ప్రాడా ప్రకటించడం కొంత ఊరటనిస్తున్నది. మన దేశంలో వందలు, వేల సంప్రదాయిక డిజైన్లు పేటెంట్లు లేక, రక్షణ లేక ఎంత దారుణమైన దోపిడీకి గురవుతున్నాయో ఈ ఉదంతం తెలియజేస్తున్నది. తరతరాలుగా వృత్తులను నమ్ముకున్నవారు పరిహారం పొందే పరిస్థితులు అంతగా లేవు. పేటెంట్లు, లైసెన్సుల వంటివాటి విషయంలో ఓ పద్ధతి అంటూ లేకపోవడం వల్లే ఇలా జరుగుతున్నది. గ్లోబల్ మార్కెట్ కమ్మేస్తున్న ప్రస్తుత తరుణంలో స్థానిక, సంప్రదాయిక నమూనాలు, తయారీ పద్ధతులపై పేటెంట్లు పొందడం ఎంతైనా అవసరం. ఇప్పటికైనా మేల్కొనకపోతే మన సాంస్కృతిక విశిష్టతలు, మన వృత్తి కళాకారుల ప్రయోజనాలు మార్కెట్ ప్రభంజనంలో కొట్టుకుపోయే ప్రమాదముంది.

## ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం
## : డియంహెచ్ఓ డా.ఈబీ.దేవి



అనంతపురం, : ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు శుక్రవారం ర్యాలీ నిర్వహించగా, ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ఈబీ.దేవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం అవసరమని, దీన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి, వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు మరియు మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతము యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు, తప్పనిసరిగా సంతానాన్ని పొందాలని, తద్వారా ఆరోగ్యవంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసరమగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని, దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం పాటించాలని, తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం, ఆస్పత్రి ప్రసవాలు, నవజాత శిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను తల్లులకు తెలియజేసి మాతృ, శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలన్నారు. ఈ జిల్లాలో మగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5,000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5,000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8,000 రూపాయలు, ఏయన్ఎంలకు, యంఎల్హెచ్పిలకు, ఆశాలకు, ఆర్యంఎన్పిసి కౌన్సిలర్ లకు ఒక్కొక్కరికి 2,500 పారితోషికం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ మహ్మద్ రఫీ, ఎచ్ఈఓ నాగరాజు, డెమో త్యాగరాజు, డిప్యూటీ ఎచ్ఈఓ గంగాధర్, పియంఓ నాగన్న, సునీల్, లక్ష్మీనరసమ్మ, వేణు, వెంకటేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కేయూ టైం స్కేల్ ఉద్యోగిపై దాడి
### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



అనంతపురం : శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో టైం స్కేల్ ఉద్యోగి నాగలింగంపై దిన కూలి ఉద్యోగి పూల సాయికుమార్ దాడి చేశాడు. ఈ అంశంపై టైమ్ స్కేల్ ఉద్యోగి నాగలింగం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. నాగలింగం ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్లో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. పనిమీద ఫిజిక్స్ డిపార్ట్మెంట్ కు వెళ్లగా, పాలం తగాదా అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ఎడ్యుకేషన్ కళాశాలలో అటెండర్ గా పనిచేస్తున్న సాయికుమార్, అటుగా వెళుతూ తీవ్ర పదజాలంతో తిడుతూ దాడి చేశాడని, అక్కడే ఉన్న తోటి ఉద్యోగులు విడిపించగా నాగలింగం పేర్కొన్నారు. నీ ఇష్టం వచ్చిన వాళ్లకు ఫిర్యాదు చేసుకో నీవు, రిజిస్ట్రార్ ఎవరికి ఫిర్యాదు చేసుకుంటావో చేసుకో నీ అంతు చూస్తా అంటూ దూషించినట్లు పేర్కొన్నారు. అలాగే మా అక్క అన్నగిరి నాగలక్ష్మి రూడ్ సెట్ క్రాస్ వద్ద జటుకలపల్లి వెళ్లడానికి ఆటో కోసం వేచి చూస్తుండగా పూల సాయికుమార్ ఆమెను బైకుతో గుద్ది వెళ్లిపోయాడని, ఆమెకు కూడా గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స చేపించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ అంశంపై యూనివర్సిటీ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు నాగలింగం తెలిపారు. మరోవైపు పూల సాయికుమార్ నాగలింగాన్ని కొడుతూ దాడి చేసిన వీడియో వైరల్ అవుతోంది.

## కూటమి ప్రభుత్వం పాలనపై
## ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది

నాలుగేళ్లలో ఇంకా అభివృద్ధి చూస్తార్న పరిటాల శ్రీరామ్

సమస్యలు తెలుసుకుంటూ సాగుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

అమరావతి, పోలవరం ప్రాజెక్టులు సీఎం పూర్తి చేస్తార్న శ్రీరామ్



అనంతపురం :కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పాలనపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోందని ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం పట్టణంలోని 19వ డివిజన్ ఇందిరా నగర్ లో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వీటిని అక్కడే ఉన్న సచివాలయ సిబ్బందికి తెలియజేసి పరిష్కరించాలని సూచించారు. చాలా చోట్ల ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కొన్ని చోట్ల సాంకేతిక కారణాలతో పథకాలు అందకపోవడంపై శ్రీరామ్ స్పందించారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించారు. పథకాలు వచ్చేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ తొలి ఏడాది పాలన పై అంతటా హర్షం వ్యక్తమవుతోందన్నారు. అలాగే సమస్యలను తెలుసుకునేందుకు తమకు ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామన్నారు. గత ఐదేళ్ల విధ్వంసం తర్వాత రాష్ట్రం ఇప్పుడిప్పుడే అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందన్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం వేగం పుంజుకుందన్నారు. 2029లోపు అమరావతి పూర్తవుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పోలవరం పై ప్రత్యేకంగా దృష్టి సారించారని.. ఆ ప్రాజెక్టు మరో రెండేళ్లలో పూర్తి చేస్తారన్నారు. నాలుగేళ్లలో ప్రజలు మరింత అభివృద్ధి చూస్తారని శ్రీరామ్ అన్నారు....



## దేవాలయ భూములను పరిరక్షించాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్



అనంతపురం, : జిల్లాలో దేవాలయాల భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ హాల్ లో జిల్లా స్థాయి ల్యాండ్ ప్రొటెక్షన్ కమిటీ మీటింగ్ ను జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2,903 ఎకరాల వరకు దేవాలయ భూములు ఆక్రమణలకు గురి కావడం జరిగిందని, వాటిని ఆక్రమణల నుంచి తొలగించి పరిరక్షించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దేవాదాయ శాఖ భూములు ఎన్ని ఉన్నాయి, అవి సాగులో ఉన్నాయా లేదా, ఎంత భూమి సాగులో ఉంది అనేది చూసుకొని, అన్ని భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. దేవాలయాల భూములనుంచి దేవాలయానికి ధూప, దీప, నైవేద్యానికి అవసరమైన నిధులు సమకూరడం జరుగుతుందన్నారు. దేవాలయాల భూములను మండల ఇంచార్జుల ద్వారా కౌలుకు ఇచ్చేలా చూసి వాటిని సాగులోకి తీసుకురావాలని, భూములను సాగు చేసే కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వాలన్నారు. జాతీయ రహదారులకు సంబంధించి దేవాలయాల భూములను భూసేకరణ చేయగా, వాటికి సంబంధించిన పెండింగ్ గల నష్టపరిహారం వచ్చేందుకోసం చర్యలు చేపట్టాలన్నారు. అన్ని దేవాలయాల భూములను జియో ట్యాగింగ్ చేయాలని, అందులో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనాయుడు, వసంతబాబు, శ్రీనివాస్, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, ఎండోమెంట్ గుంతకల్ ఈవో మరం మల్లికార్జున, కసాపురం ఏఈఓ, ఈవోలు, ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ కమిషనర్ లు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పీ4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలి

జిల్లా అధికారులు ఒక్కో కుటుంబాన్ని

దత్తత తీసుకోవాలి

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్

డాక్టర్ వినోద్ కుమార్.వి.



అనంతపురం, : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జీరో పావర్టీ పీ4 (పబ్లిక్, ప్రైవేట్, ప్రజలు, భాగస్వామ్యం. పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్షిప్) కార్యక్రమంపై సీపీఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జీరో పావర్టీ పీ4 కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమం కింద జిల్లా వ్యాప్తంగా 68,316 మంది బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందని, వారి భవితకు భరోసా కల్పించేందుకు దాతలను (మార్గదర్శకులను) గుర్తించాలన్నారు. ఇప్పటివరకు 20 మంది మార్గదర్శకులు లాగిన్ అయి రిజిస్ట్రేషన్ అయ్యారని, వారు 813 మందిని దత్తత తీసుకున్నారన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అర్హత కలిగిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకోసం మార్గదర్శకులను గుర్తించాలన్నారు. మార్గదర్శకుల గుర్తింపు కోసం పరిశ్రమల శాఖ, డీఈవో, ఎస్ఎస్ఏ ఏపీసీ, డీసీఓ, డీఎంహెచ్ఓ, డ్రగ్స్ ఎడి, డిటిసి, డీసీఓ, తదితర అన్ని శాఖల అధికారులు వారి పరిధిలోని పరిశ్రమల యాజమాన్యాలు, పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్నవారు, ఎన్ఆర్ఐలు, ఎన్జీవోలు, డాక్టర్లు, హౌస్ సర్జన్లు, మెడికల్ షాప్ వారు, ఫర్టిలైజర్స్ షాప్స్, వెహికల్ డీలర్స్, తదితర అన్ని రకాల సంస్థలు, అసోసియేషన్లతో సమావేశాలు నిర్వహించాలని, వారికి మార్గదర్శకులకు సంబంధించి అవగాహన కల్పించాలన్నారు. వచ్చే సోమ, మంగళవారంలోపు ఆయా శాఖల పరిధిలో స్టాక్ హోల్డర్లతో సమావేశాల నిర్వహణ పూర్తి చేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులకు, గ్రామస్థాయి అధికారులకు మార్గదర్శకుల ఎంపికకు సంబంధించి శనివారం శిక్షణ ఇవ్వాలని సూచించారు. జిల్లా అధికారులందరూ ఒక్కో కుటుంబాన్ని దత్తత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం కింద ఆగస్టు 15 నాటికి చేరుకోవాల్సిన గమ్యాన్ని చేరుకునేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు ఈ కార్యక్రమంపై గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని, ఈనెల 21వ తేదీ నుంచి ఆగస్టు 6వ తేదీ వరకు ఎంపిక చేసిన బంగారు కుటుంబాల వద్దకు వెళ్లి చదువు, ఇల్లు, ఇతర ఏ రకమైన సాయం కావాలి, తదితర వివరాలపై సర్వే చేపట్టాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సీపీఓ అశోక్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాస్ యాదవ్, డీఈవో ప్రసాద్ బాబు, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డీపీఓ నాగరాజు నాయుడు, డీఎంహెచ్ఓ డా.ఈబీ.దేవి, డిటిసి వీర్రాజు, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేను మాటల మనిషిని కాదు..పని చేసి చూపిస్తున్నా

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

టీడీపీ అధ్యక్షుడు, పరిశీలకులతో కలిసి

ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే

30ఏళ్లుగా సమస్యగా ఉన్న డంపింగ్

యార్డును తరలిస్తున్నాం



తొలి ఏడాదిలో 118కోట్లతో అభివృద్ధి చేశాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి అనంతపురం : వైసిపి నాయకుల్లా తాను మాటలు మనిషిని కాదని, పని చేసి చూపిస్తున్నానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇందుకు ఏడాది పాలనే నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్ లో పర్యటించారు. వినాయక దేవాలయం వద్ద నుంచి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, అనంతపురం నియోజకవర్గ టిడిపి పరిశీలకుడు లక్ష్మీనారాయణలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి హర్షం వ్యక్తమైంది. ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్లు వంటి పథకాల మీద మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. కాలనీలోని కొన్ని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ జగన్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ సర్వనాశనం చేశారన్నారు. అమరావతితో మూడుముక్కలాట ఆడి, రాజధాని ఏది అని చెప్పుకోలేని పరిస్థితి తీసుకొచ్చారన్నారు. పోలవరాన్ని పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని..ఇప్పుడు అంచనాలు రెట్టింపు అయ్యాయన్నారు. వీటన్నింటినీ ఏడాది కాలంలోనే గాడిలో పెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. గతంలో రైతులకు ఇవ్వాల్సిన బకాయిలను కూడా పెండింగ్ పెట్టారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఆ చెల్లింపులు చేశారన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు కేటాయించి మళ్లీ పూర్వ వైభవం తెచ్చారన్నారు. ఏడాది కాలంలోనే 9.50 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు, 8.50 లక్షల ఉద్యోగాలు తీసుకువచ్చారన్నారు. అలాగే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 118 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. 30 ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న డంపింగ్ యార్డ్ తరలింపు తో పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, నడిమివంక, మరువవంక ప్రొటెక్షన్ వాల్స్ కూడా నిర్మిస్తున్నామని చెప్పారు. సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న రుద్రంపేట, 80 ఫీట్ రోడ్డును నిర్మించామన్నారు. వైసిపి నాయకులలా మాటలు చెబుతూ కాలం గడిపే నాయకుల మేంకాదన్నారు. మాట ఇచ్చామంటే అది చేసి చూపిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కృష్ణం రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జకీయుల్లా గౌస్ మోహిద్దీన్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, కార్పొరేటర్ బాలాంజనేయులు, టిడిపి నాయకులు నెట్టెం బాలకృష్ణ, మారుతి ప్రసాద్, జనార్దన్, రమాదేవి, తాతి మధు, శ్రీకాంత్, లక్ష్మీ నారాయణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం

- : గతంలో కంటే సంక్షేమాన్ని రెట్టింపు..

అభివృద్ధిని పరిపంతలుగా చేస్తున్నాం..

- : రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య

పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ

మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

- : కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో నిర్వహించిన

సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్,

ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు..





అనంతపురం,: ఉరవకొండ నియోజకవర్గానికి ఏ విధంగా అయితే ప్రాధాన్యత ఇస్తున్నామో రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి కూడా అదే విధంగా ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి 300 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి ఏ విధంగా అయితే ప్రాధాన్యత ఇస్తున్నామో రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి కూడా అదే విధంగా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తనకు స్థానిక ప్రాధాన్యతలు తెలుసని, కణేకల్లు మండలానికి కూడా మాల్యం బ్రిడ్జి మంజూరు చేసి పనులు చేస్తున్నామన్నారు. రైతులు బాగుపడాలని దాదాపు 35 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి హెచ్.ఎల్.సి కెనాల్ లో నియోజకవర్గం నుంచి పెన్నోబులం వరకు అత్యవసర పనులను చేస్తున్నామని తెలిపారు. ఖజానాని ఖాళీ చేసి భయంకరమైన పరిస్థితుల్లోకి తీసుకెళ్లారని, కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే చేసి చెప్పింది భారతదేశంలో ఇంక అప్పులు తీసుకోలేని పరిస్థితి ఏ రాష్ట్రానికి ఉంది అంటే అది ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే అని తేల్చిచెప్పిందన్నారు. ప్రతి నెల ఖర్చులకు డబ్బులు సర్దుబాటు చేయడం పెద్ద సవాలుగా మారిందన్నారు. గ్రామాల్లో మహిళలు ఎలాగైతే ఖర్చుల కోసం ఇబ్బంది పడుతుంటారో అదేవిధంగా రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధులు సమకూర్చడం కూడా సమస్యగా ఉంటుందన్నారు. గత ప్రభుత్వం దివాలా తీయించినా ముఖ్యమంత్రి చంద్రబాబు చతురత, అనుభవంతో రాష్ట్రం ప్రగతి బాట పట్టిందన్నారు. రాష్ట్ర ఆదాయం పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. పెద్దపెద్ద కంపెనీ ద్వారా పెట్టుబడులు పెట్టించి ఉపాధి కల్పనకు ముఖ్యమంత్రి అనునిత్యం శ్రమిస్తుంటారని గుర్తు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రజలకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. పేదల్ల కష్టాలు తెలిసిన వారు కాబట్టే తాము ఎంత శ్రమ ఉన్న భుజాన వేసుకుని ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడికెళ్లినా గైడెన్స్ ఇస్తున్నారు కాబట్టే కష్ట కాలంలో నిలబడగలుగుతున్నామన్నారు. గతంలో కంటే తల్లికి వందనం పథకాన్ని అధికంగా ఇస్తున్నామని, పెన్షన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచామని, అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలోనే రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గతంలో కంటే తాము సంక్షేమాన్ని రెట్టింపు చేశామని, అభివృద్ధిని పరిపంతలుగా చేస్తున్నామన్నారు. ఐదేళ్లు హెచ్.ఎల్.సి పనులు చేపట్టలేదని, తాము పనులు చేపట్టామని, ఎర్రగుంట గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేశామన్నారు. రాష్ట్రానికి మంత్రినైనా అనంతపురం జిల్లా అభివృద్ధికి మొదటి కార్మికగా ఉంటానని హామీ ఇచ్చారు. కరువు ప్రాంతమైన మన జిల్లాలో బీదల కష్టాలను కొంచెమైన తీర్చగలిగితే చాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లా రుణం తీర్చుకునేందుకు పనిచేస్తామన్నారు. ముఖ్యంగా తన పూర్వీకుల రాజకీయ నేపథ్యం రాయదుర్గం నియోజకవర్గంతో ముడిపడిందన్నారు. అందువల్లే ఉరవకొండతో పాటు రాయదుర్గంతో గట్టి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి క్షణం ప్రజాహితమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసం, ఆశీస్సులతో ఏర్పడిన ప్రభుత్వం పేదరికాన్ని దూరం చేయటానికి ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఐదేళ్ల దుష్టపాలన హెచ్.ఎల్.సి వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో హెచ్.ఎల్.సి కు అత్యవసర పనులకు అనుమతులు లభించాయన్నారు. వారందరి చలవవల్లే గండ్లు, పైపింగ్లు పడే పరిస్థితి నుంచి బయట పడగలుగుతున్నామన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ తో తనకున్న వ్యక్తిగత పరిచయాలతో సకాలంలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు నడిపిస్తుంటారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రితో పాటు పయ్యావుల అనేక నిద్రలేని రాత్రులు గడుపుతుంటారన్నారు. నిధుల సమీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద కష్టంగా మారిందన్నారు. అయినప్పటికీ జిల్లాను ఏదో విధంగా అభివృద్ధి పరచాలనే దృఢ లక్ష్యంతో మంత్రి నిధులు సమకూర్చగలుగుతున్నారన్నారు. ఇంత గడ్డు పరిస్థితుల్లో కూడా రూ.3800 కోట్లతో హంద్రీనీవా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నాయన్నారు. ఆ పనులు పూర్తి కాకుండానే జీడిపల్లి భైరవాని తిప్ప ప్రాజెక్టు పనులు పునః ప్రారంభించామన్నారు. అప్పటిదాకా, మాల్యం బ్రాంచ్ కాలువలకు నిధులు సమకూర్చి సకాలంలో పూర్తి చేయడానికి మంత్రి తోడ్పాటు అందించాలన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న దశలో రాయదుర్గాన్ని కూడా ప్రతిపాదన చేయించుకొమ్మని ముందే అప్రమత్తం చేశారన్నారు. నేమకల్లు రిజర్వాయర్ తో పాటు హెచ్.ఎల్.సి ఆధునీకరణ పనులను పూర్తి చేసుకోవడానికి మంత్రి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం ఎర్రగుంట గ్రామంలో ఒక కోటి 72.99 లక్షల రూపాయల వేయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి, విప్ ప్రారంభించారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వసతుల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత గ్రామంలోని ఎస్సేరంగస్వామి ఆలయం దగ్గరలోని హెచ్.ఎల్.సి కెనాల్ లో అండర్ టన్నెల్ (యుటి) పనులను మంత్రి, విప్ పరిశీలించారు. కాలువకు త్వరలో నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటికే చాలావరకు పనులు పూర్తి చేశామని, కాలువ నీటి పంపిణీకి ఎలాంటి సమస్య ఎదురు కాదని ఇంజనీర్లు వివరించారు. ఈనెల 15 నుంచి హెచ్.ఎల్.సి కి, హంద్రీనీవా కాలువలకు నీటిని సరఫరా చేసుకోవడం జరుగుతోందని మంత్రి ప్రకటించారు. ఈలోగా మిగిలిన పనులను కూడా పూర్తి చేసి సక్రమ నీటి పంపిణీకి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మానవ స్పర్శ ఉంటేనే ఏఐకి శోభ

కృత్రిమ మేధస్సు (ఏఐ) అనేది యంత్రాలు మానవులలాగా ఆలోచించి, మానవ సామర్థ్యాలను అనుకరించే పనులను చేయగల సాంకేతికత. ఈ సాంకేతికత భారీ డేటాను సేకరించి, గణిత నమూనాలు లేదా అల్గారిథమ్ ల ద్వారా నమూనాలను గుర్తించి, ఊహలు చేసేందుకు శిక్షణ పొందుతుంది. శిక్షణ తర్వాత, ఈ అల్గారిథమ్లు వివిధ అనువర్తనాల్లో ఉపయోగించబడతాయి, కొత్త డేటా నుండి నేర్చుకుంటూ, చిత్రాల్ని గుర్తించడం, భాషా ప్రాసెసింగ్, డేటా విశ్లేషణ వంటి సంక్లిష్ట పనులను మరింత ఖచ్చితత్వంతో నిర్వహిస్తాయి.

మానవ భాషలో సంభాషించే ఏఐ

ఏఐలో ప్రధాన రకాలు ఉన్నాయి. మెషిన్ లెర్నింగ్ డేటా నుండి నేర్చుకుని నిర్దిష్ట పనులను చేస్తుంది. దాని ఖచ్చిత త్వం అనుభవంతో పాటు పెరుగుతుంది. డీప్ లెర్నింగ్ మానవ మెదడును పోలి ఉంటుంది. అది న్యూరల్ నెట్ వర్క్ ల ద్వారా సంక్లిష్ట నమూనాలను గుర్తిస్తుంది. వైద్య చిత్రాల విశ్లేషణ, ఉపగ్రహ చిత్రాల్లో కదలికలు, ప్రకంపనల ను గుర్తించడం వంటి పనులకు ఉపయోగపడుతుంది. న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్పీ) మానవ భాషను అర్థం చేసుకుని, సంభాషించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జనరేటివ్ ఏఐ టెక్స్ట్, చిత్రాలు, వీడియోల వంటి కొత్త కంటెంట్ను సృష్టిస్తుంది. కళ, వినోదం, మార్కెటింగ్, సాఫ్ట్వేర్ మొదలైన అనేక రంగాల్లో, వాటి అభివృద్ధిలో అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. ఏఐ ఏజెంట్లు స్వయంచాలకంగా (తమకు తామే స్వయంగా) నిర్ణయాలు తీసుకుంటాయి. ఏజెంటిక్ ఏఐ బహుళ ఏజెంట్ల సమన్వయంతో సంక్లిష్ట పనులను నిర్వహిస్తుంది. ఉదాహరణకు, పరిశోధన లేదా సాఫ్ట్వేర్ సమస్యల వంటివి పరిష్కరిస్తుంది.

భవిష్యత్తులో ఏఐ వాటా 90 శాతం

ఏఐ నైపుణ్యాల డిమాండ్ గత దశాబ్దంలో నాలుగు రెట్లు పెరిగింది. ప్రస్తుతం ఏఐ సంబంధిత ఉద్యోగులకు 11 శాతం ఎక్కువ వేతనం లభిస్తున్నాయి. సమాచారం, ఆర్థిక శాఖ, పరిపాలన రంగాల్లో ప్రత్యేకంగా ఏఐని ఉపయోగిస్తున్నారు. అనేక ఇతర రంగాలలో ఏఐ వాడకం నానాటికీ అనూహ్యంగా పెరుగుతోంది. ఏఐ డేటా ఎంట్రీ వంటి పునరావృత (రొటీన్) పనులను ఆటోమేటిక్ గా వేగంగా పని చేస్తుంది. భారీ డేటాను నిర్వహించి, ఖచ్చితమైన నిర్ణయాలకు సహాయపడుతుంది. చాట్ బాట్లు కస్టమర్ డిమాండ్ మేరకు ట్రీమ్లైన్ చేస్తాయి. జే.పీ. మోర్గాన్ ఒమ్ని ఏఐ ప్లాట్ఫారమ్ ఆర్థిక అంతర్దృష్టులను అందించి, ఖర్చులను తగ్గిస్తుంది. 2028 నాటికి 90 శాతం యజమానులు ఏఐని అమలు పరచాలని చూస్తున్నారు. ఏఐ ఆటోమేషన్ ద్వారా 25 శాతం ఉద్యోగాలను భర్తీ చేయవచ్చు. కానీ సైబర్ సెక్యూరిటీ, డేటా విశ్లేషణ వంటి కొత్త రంగాల్లో అవకాశాలను మరింత ఎక్కువగా సృష్టించే అవకాశం ఉంది.

# “ప్రణాళిక బద్ధమైన కుటుంబం శ్రేయస్కరం “ డా.ఈ.బీ.దేవి.డి యం హెచ్ ఓ



అనంతపురం,: **జులై 11:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది , ఈ కార్యక్రమం ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి , డాక్టర్ ఈబీ దేవి జెండా ఊపి ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జూలై 11, వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందని ఈ సంవత్సరం థీమ్ , “ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అంతరం, అవసరమని ప్రజలలోకి తీసుకెళ్లడానికి , వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు మరియు మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకోవడం జరుగుతుందని ప్రస్తుతము యువ జనాభా సంఖ్య తగ్గుతున్న కారణంగా ప్రతి ఒక్క దంపతులు , తప్పనిసరిగా సంతానాన్ని పొందాలని తద్వారా ఆరోగ్యవంతమైన యువ జనాలు పెరిగి దేశానికి అవసరమగు పౌరులుగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు, అంతేకాక బాల్యవివాహాలు పూర్తిగా అరికట్టాలని దంపతులు ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భదారుల మధ్య ఆరోగ్యకరమైన సమయం మరియు అందరం పాటించాలని తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డకు జన్మ ఇవ్వడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు, క్రమబద్ధమైన గర్భవతుల పరీక్షలు, పోషకాహారం ,ఆస్పత్రి ప్రసవాలు, నవజాతశిశు సంరక్షణ, తల్లిపాలు అనుబంధ ఆహారం వంటి వాటి ఆవశ్యకతను



తల్లులకు తెలియజేసి మాతృ మరియు శిశు మరణాలు అరికట్టడానికి ఆరోగ్య సిబ్బంది దీక్షతో పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ జిల్లాలో, ముగ్గురు పిల్లలు కలిగిన దంపతులకు లాటరీ ద్వారా, ఎంపిక చేసి వారికి, కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతి పాటించిన వారికి ఇద్దరికీ చొప్పున 5000 రూపాయలు, కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు చేసుకున్న వారికి ఒక్కరికి 5000 రూపాయలు, గైనకాలజిస్ట్ కు 8000 రూపాయలు, ఏ యన్ యం లకు ,యం ఎల్ హెచ్ పి లకు ,ఆశాలకు ,ఆర్ యం ఎన్ సి ఎస్ కౌన్సిలర్స్ లకు ఒక్కొక్కరికి 2500 పారితోషికం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ మహ్మద్ రఫీ , ఎస్ ఈ ఈ ఓ నాగరాజు,డెమో త్యాగరాజు , డిప్యూటీ ఎచ్ ఈ ఓ గంగాధర్ ,పి యం ఓ నాగన్న ,సునీల్ ,లక్ష్మీనరసమ్మ, వేణు ,వెంకటేష్ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా కోట్ల విలువ చేసే భూములు కాజయాలని చూస్తే ఊరుకోం వాల్మీకి సేవాదళ్ బుల్లెట్ లింగమయ్య



అనంతపురం అర్బన్, : వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం అనంతపురం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తాడిపత్రి కుల్లాయమ్మకు చెందిన భూమి అనంతపురం జిల్లా గుత్తి అనంతపురం హైవే రోడ్డు లో సర్వే నెంబర్ 164%,165%ి లోఉన్న 2 ఎకరాల 80 సెంట్లు భూమిని మాసినేని రామయ్య, తమ్ముని కొడుకు అమరేంద్ర వారు దౌర్జన్యంగా ఆన్లైన్ గత ప్రభుత్వంలో ఎక్కించుకోవడం జరిగింది, ఆ భూమి రిజిస్టర్ ఒకరి పేరు మీద ఉంటే మరొకరు ఏ విధంగా ఆన్లైన్ చేయించుకుంటారని ప్రశ్నించారు. పేద ప్రజల వాల్మీకి భూములను బదా,బాబులు ఆర్థిక బలంతో ఆన్లైన్ చేయించుకోవడం సరైనది కాదని సూటిగా హెచ్చరించారు. ఒక్కొక్కసారి ఒక్కో విధంగా డబ్బులు ఇస్తామని చెప్పి, ఆన్లైన్ ఎక్కించుకోవడం తప్పుయింది, చెప్పి కూడా దానిని పట్టించుకోకుండా మరోసారి అడిగితే, ఈ భూమి వారిని కొల్లాయమ్మ వారి కుటుంబ సభ్యులను భయబ్రాంతులకు గురి చేస్తూ మీకు ఇష్టం వచ్చిన వారితో చెప్పుకోండి అని చెప్పడంపై తీవ్ర స్థాయిలో ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ బలకు బదులను ఉపయోగించి పేద ప్రజల భూములను ఆన్లైన్ చేయించుకోవడంపై విమర్శించారు. దీనిపై కలెక్టర్, ఆర్డీఓ, ఎమ్మార్వో, అధికారులందరూ స్పందించి పేద ప్రజల భూములకు న్యాయం చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలియజేశారు. మాసినేని రామయ్య, తన సోదరుడి కుమారుడు అమరేంద్ర కేవలం కోర్టుల పేరుతో, కోర్టులో కూడా వీరికే న్యాయం జరిగిన కూడా ఏ బలం లేకపోయినా అధికారులకు లంచాలతో మేనేజ్ చేయించి కోట్ల విలువ చేసే భూములను కాజేయాలని దురుద్దేశం చేస్తున్నారని ఆరోపించారు. వీరికి న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకులను ఏకం చేసి న్యాయం జరిగేంత వరకు పోరాటం సాగిస్తామని తెలియజేశారు. ఈ సమావేశంలో వాల్మీకి సేవాదళ్ చిన్న, వాల్మీకి సేవాదళ్ భార్గవ, వాల్మీకి సేవాదళ్ నారాయణస్వామి, వాల్మీకి సేవాదళ్ చంద్ర, భార్గవ లక్ష్మీదేవి రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు “ యాంటీ డ్రగ్ అవేర్నెస్ “ పై అవగాహన



అనంతపురం అర్బన్, జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులకు " యాంటీ డ్రగ్ అవేర్నెస్ " పై త్రీటౌన్ పోలీసులు అవగాహన చేశారు. ఈసందర్భంగా ఆయా త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ మాట్లాడారు. గంజాయి, తదితర మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు నాశనమవుతాయన్నారు. మత్తు పదార్థాల జోలికెళ్లకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుండే సిద్ధం కావాలన్నారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే దేహాన్ని మనసు తెలియకుండానే అవి పీల్చిపిప్పి చేస్తాయి. అంతేకాదు తనపై నియంత్రణ కోల్పోయి విచక్షణారహితంగా ప్రవర్తించేలా చేస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ మాదక ద్రవ్యాల జోలికెళ్ల రాదని సి.ఐ తెలియజేశారు.



# రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు..

గంజాయి అక్రమ రవాణా నిర్మూలనకు కృషి..





అన్నమయ్య జిల్లా: ?గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ఈగల్ టీం ఐజి, శ్రీ.ఆకే రవికృష్ణ ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు, అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ రైళ్ళల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నమయ్య జిల్లా పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం రైల్వే కోడూరు నుండి రాజంపేట మీదుగా వెళ్లే ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైల్ బోగీలను తనిఖీలు చేశారు. గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు , అక్రమరవాణాను అరికట్టే విధంగా చర్యలు చేపట్టారు. డ్రగ్స్ పై సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు గానీ, స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసు అధికారులు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సమాచారం అందించాలని కోరారు. తనిఖీలలో ఈగల్ టీం పోలీసులు, జిల్లా పోలీసులు , రైల్వే ఆర్పీఎఫ్ , జి ఆర్ పి పోలీసులు పాల్గొన్నారు.

# రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం....

కనేకల్ : గతంలో కంటే సంక్షేమాన్ని రెట్టింపు.. అభివృద్ధిని పరింతులుగా చేస్తున్నాం.... రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్... కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు.. ఉరవకొండ నియోజకవర్గానికి ఏ విధంగా అయితే ప్రాధాన్యత ఇస్తున్నామో రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి కూడా అదే విధంగా ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోని కనేకల్ మండలం ఎర్రగుంట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక %ు% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, తదితరులు









పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి 300 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఉరవకొండ నియోజకవర్గానికి ఏ విధంగా అయితే ప్రాధాన్యత ఇస్తున్నామో రాయదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి కూడా అదే విధంగా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. తనకు స్థానిక ప్రాధాన్యతలు తెలుసని, కష్టమైనా కూడా మాల్యం బ్రిడ్జిని మంజూరు చేసి పనులు చేస్తున్నామన్నారు. రైతులు భూగుండాలని దాదాపు 35 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి హెచ్.ఎల్.సి కెనాల్ లో నియోజకవర్గం నుంచి పెన్నోబులం డ్యాం వరకు అత్యవసర పనులను చేస్తున్నామని తెలిపారు. ఖజానాని ఖాళీ చేసి ఆర్థికంగా ఇబ్బందికరమైన పరిస్థితుల్లోకి తీసుకువెళ్లారని, కేంద్ర ప్రభుత్వ సంస్థ సర్వే చేసి చెప్పింది భారతదేశంలో ఇంక అప్పులు తీసుకోలేని పరిస్థితి ఏ రాష్ట్రానికి ఉంది అంటే అది ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రమే అని తేల్చిచెప్పిందన్నారు. ప్రతి నెల ఖర్చులకు డబ్బులు సర్దుబాటు చేయడం పెద్ద సవాలుగా మారిందన్నారు. గ్రామాల్లో మహిళలు ఎలాగైతే ఖర్చుల కోసం ఇబ్బంది పడుతుంటారో అదేవిధంగా రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధుల సమకూర్చడం కూడా సమస్యగా ఉంటుందన్నారు.

గత ప్రభుత్వం దివాలా తీయించినా ముఖ్యమంత్రి చంద్రబాబు చతురత, అనుభవంతో రాష్ట్రం ప్రగతి బాట పట్టిందన్నారు. రాష్ట్ర ఆదాయం పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. పెద్దపెద్ద కంపెనీ ద్వారా పెట్టుబడులు పెట్టించి ఉపాధి కల్పనకు ముఖ్యమంత్రి అనునిత్యం శ్రమిస్తుంటారని గుర్తు చేశారు. తద్వారా రాష్ట్ర ప్రజలకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆదాయం కూడా పెరుగుతుందన్నారు. పేదోళ్ల కష్టాలు తెలిసిన వారు కాబట్టే తాము ఎంత శ్రమ ఉన్న భుజాన వేసుకుని ఉదయం నుంచి రాత్రి వరకు పనిచేస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు గైడెన్స్ ఇస్తున్నారు కాబట్టే కష్ట కాలంలో నిలబడగలుగుతున్నామన్నారు. గతంలో కంటే తల్లికి వందనం పథకాన్ని అధికంగా ఇస్తున్నామని, పెన్షన్లను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచామని, అన్నదాత సుఖీభవ పథకం కింద త్వరలోనే రైతులకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గతంలో కంటే తాము సంక్షేమాన్ని రెట్టింపు చేశామని, అభివృద్ధిని పరింతులుగా చేస్తున్నామన్నారు. ఐదేళ్లు హెచ్.ఎల్.సి పనులు చేపట్టలేదని, తాము పనులు చేపట్టామని, ఎర్రగుంట గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేశామన్నారు. రాష్ట్రానికి మంత్రిగానే అనంతపురం జిల్లా అభివృద్ధికి మొదటి కూలీగా పని చేస్తానన్నారు. కరువు ప్రాంతమైన మన జిల్లాలో బీదల కష్టాలను కొంచమైన తీర్చగలిగితే చాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో జిల్లా రుణం తీర్చుకునేందుకు పనిచేస్తామన్నారు. ముఖ్యంగా తన పూర్వీకుల రాజకీయ నేపథ్యం రాయదుర్గం నియోజకవర్గంతో ముడిపడిందన్నారు. అందువల్లే ఉరవకొండతో పాటు రాయదుర్గంతో గట్టి సంబంధాలు కొనసాగుతున్నాయన్నారు. ఈ ప్రాంతం కూడా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి క్షణం ప్రజాహితమే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రజల విశ్వాసం, ఆశీస్సులతో ఎంపికైన ప్రభుత్వం పేదరికాన్ని దూరం చేయటానికి ఎంతగానో శ్రమిస్తోందన్నారు. ఐదేళ్ల వైకాపా దుష్టపాలన హెచ్.ఎల్.సి వ్యవస్థను నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సహకారంతో హెచ్.ఎల్.సి అత్యవసర పనులకు అనుమతులు లభించాయన్నారు. వారందరి చలవల్లే గండ్లు, పైపింగ్లు పడే పరిస్థితి నుంచి బయట పడగలుగుతున్నామన్నారు. మంత్రి పయ్యావుల కేశవ్ తో తనకున్న వ్యక్తిగత పరిచయాలతో సకాలంలో తగిన సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు నడిపిస్తుంటారని పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రితో పాటు పయ్యావుల అనేక నిద్రలేని రాత్రులు గడుపుతుంటారన్నారు. నిధుల సమీకరణ ప్రస్తుత పరిస్థితుల్లో పెద్ద కష్టంగా మారిందన్నారు. అయినప్పటికీ ప్రజలను ఏదో విధంగా అభివృద్ధి పరచాలనే దృఢ లక్ష్యంతో మంత్రి నిధులు సమకూర్చగలుగుతున్నారన్నారు. ఇంత గడ్డు పరిస్థితుల్లో కూడా రూ.3800 కోట్లతో హంద్రీనీవా అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే ఆగిపోయిన జీడిపల్లి భైరవాని తిప్ప ప్రాజెక్ట్ పనులు పునః ప్రారంభించనున్నారు. ఆవులదట్ల, మాల్యం బ్రాంచ్ కాలువలకు నిధులు సమకూర్చి సకాలంలో పూర్తి చేయడానికి మంత్రి తోడ్పాటు అందించారన్నారు. జల్ జీవన్ మిషన్ కింద ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్న దశలో రాయదుర్గాన్ని కూడా ప్రతిపాదన చేయించుకొమ్మని ముందే మంత్రి అప్రమత్తం చేశారన్నారు. నేమకల్లు రిజర్వాయర్ తో పాటు హెచ్.ఎల్.సి ఆధునికరణ పనులను పూర్తి చేసుకోవడానికి మంత్రి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎర్రగుంట గ్రామంలో ఒక కోటి 72.99 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి, విప్ ప్రారంభించారు. తదనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వసతుల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. ఆ తరువాత గ్రామంలోని ఎన్నేరంగస్వామి ఆలయం దగ్గరలోని హెచ్.ఎల్.సి కెనాల్ లో అండర్ టన్నెల్ (యుటి) పనులను మంత్రి, విప్ పరిశీలించారు. కాలువకు త్వరలో నీటిని విడుదల చేయనున్న నేపథ్యంలో పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటికే చాలావరకు పనులు పూర్తి చేశామని, కాలువ నీటి పంపిణీకి ఎలాంటి సమస్య ఎదురు కాదని ఇంజనీర్లు వివరించారు. ఈనెల 15 నుంచి హెచ్.ఎల్.సి, హంద్రీనీవా కాలువలకు నీటిని సరఫరా చేసుకోవడం జరుగుతోందని మంత్రి ప్రకటించారు. ఈలోగా మిగిలిన పనులను కూడా పూర్తి చేసి సక్రమ నీటి పంపిణీకి సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో

# వేలాదిమంది విద్యార్థులతో కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మహాధర్నా

**పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అనంతలో తోపుడుబండ్ల మీద కూరగాయలు అమ్ముతూ నిరసన**

**విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల ఎప్పుడు**

**కోర్స్ పూర్తి చేసుకున్న సర్టిఫికెట్ రాక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**రాష్ట్ర బడ్జెట్లో అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించిన రియంబర్స్మెంట్ డబ్బులు పేపర్ ప్రకటనలకే పరిమితమా విడుదల ఉందా??**

**యువగలం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**డిగ్రీ అడ్మిషన్లు నోటిఫికేషన్ విడుదల చేయాలి**

**ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలి**

**ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి**





అనంతపురం అర్బన్, : అనంతపురం అర్బన్:: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని, పేద విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, డిగ్రీ అడ్మిషన్లకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమంలో భాగంగా అనంతపురం నగరంలో వేలాది మంది విద్యార్థులతో తోపుడుబండ్ల మీద కూరగాయలు అమ్ముతూ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి డిఆర్ఓ గారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి శివారెడ్డి రాష్ట్ర సహాయ కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ రాష్ట్రం లో ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే పేద విద్యార్థుల కష్టాలు తీరుస్తాను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులను ఇబ్బందులు గురిచేస్తుంది పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ డబ్బులు ప్రభుత్వం వచ్చిన రెండు నెలల లోపే విద్యార్థుల ఖాతాలలో జమ చేస్తామని హామీ ఇచ్చిన విద్యా శాఖ మంత్రి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న కూడా నేటికీ పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు జమ చేయలేదని రాష్ట్ర ప్రభుత్వం పైన మండిపడ్డారు, రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో మీరు ప్రకటించిన పెండింగ్లో డబ్బులు కేవలం పేపర్ ప్రకటనలకే పరిమితమా లేక విడుదల ఉందా అని పేర్కొన్నారు.. డిగ్రీ ఇంజనీరింగ్ పీజీ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థులు వారికి ఉద్యోగాలు వచ్చిన పై చదువులకు వెళ్లాలన్న వారికి రావాల్సిన సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యులు ఇవ్వకపోవడంతో వారు ఉద్యోగాలకు వెళ్లలేక పోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదాది పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకుంటున్నారు కానీ విద్యార్థుల కష్టాలు మాత్రం రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించడలేదని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు ఉన్నత చదువులను దూరం చేసే జీవో నెంబర్ 77 నెలలు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల పూర్తయి మూడు నెలలు కావస్తున్న నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయాన్ని పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు.. పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఆఫీస్ బేరర్స్ వెంకటే నాయక్ నరసింహ యాదవ్ మంజునాథ్ వంశీ చందు నగర కార్యదర్శి ఉమా మహేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు మౌళి విహార్ నాని సమీర్ రాజేష్ రాజు పవన్ పవన్ తరుణ్ బాష్టాన్ దిలీప్ ప్రశాంత్ పాల్గొన్నారు

# సమాఖ్య ప్రభుత్వ అభివృద్ధి దృక్పథానికి ప్రతీకగా ధర్మవరం నుంచి శ్రామిక సాధికారతకు శుభారంభం.

**మహిళలు తమ కాళ్లపై తామే నిలబడేందుకు ఇది ఒక చక్కటి అవకాశం.**

**కుట్టుమిషన్ ఓ సాధనం మాత్రమే కాదు %-% అది ఓ సాధికారత ప్రయాణం ప్రారంభం.**

**నైపుణ్యంతోనే జీవనోపాధి, గౌరవం %-% ఈ శిక్షణ దిశగా మేము ముందడుగు వేశాం.**

**వెనుకబడిన వర్గాల మహిళల జీవితాల్లో వెలుగు నింపే కార్యక్రమం ఇది.**

**ప్రతి అక్కా చెల్లెలూ తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునే శక్తి ఈ శిక్షణలో ఉంది.**

**ఉచితంగా శిక్షణతోపాటు కుట్టుమిషన్ అందించి వారిని ఉపాధి మార్గంలో నిలుపుతున్నాం.**

**పార్టీ గుర్తులు కాదు %-% ప్రజల జీవితాల్లో మార్పు ముఖ్యమన్నదే మా ధ్యేయం.**

**ఇది కేవలం శిక్షణ కేంద్రం కాదు %-% ఆర్థిక స్వాతంత్ర్యం సాధించే మెట్టిప్రయత్నం.**


**మంత్రి సత్య కుమార్ యాదవ్.**






ధర్మవరం, : ఆత్మనిర్భర భారత లక్ష్యాన్ని ముందుంచుకుని, రాష్ట్ర వ్యాప్తంగా స్వయం ఉపాధి మరియు మహిళా సాధికారత దిశగా చేపట్టిన కీలక ప్రగతి చర్యలలో భాగంగా, ధర్మవరంలోని శ్రీ శక్తి భవన్లో ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వానికి అనుబంధంగా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ, బీసీ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అమలు అవుతోంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, ఇతర కూటమి పార్టీల నాయకులు కలిసి పాల్గొన్నారు. పార్టీలకతీతంగా రాజకీయ భిన్నతలకు అతీతంగా, మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ నూతన ఆవిష్కరణకు మద్దతుగా పల్లని చేతులు కలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు తమ స్వంత జీవితాన్ని నిర్మించుకునే నైపుణ్యాన్ని ఇచ్చే ప్రయత్నం ఇది. ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా, శిక్షణ పూర్తిచేసిన ప్రతి లబ్ధిదారుకు ఉచితంగా కుట్టుమిషన్ అందించడం ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇది కేవలం శిక్షణ కాదు %-% ఇది గౌరవంగా స్వతంత్రం జీవించే దిశగా వేసిన తొలి అడుగు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా %బీసీ, ఇబీసీ%, కమ్మ, రెడ్డి, క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, కాపు (ఐబిఐ) వర్గాల మహిళలకు పూర్తి ఉచితంగా ప్రాథమిక టైలరింగ్ శిక్షణను అందిస్తున్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన వారికి కుట్టుమిషన్లు అందజేయడం జరుగుతుంది. ధర్మవరం నియోజకవర్గంలో మొత్తం 6 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటిలో ధర్మవరం మునిసిపాలిటీలో 4, ముదిగుబ్బ మండలంలో 2 కేంద్రాలు కొనసాగుతున్నాయి. మొత్తం 864 మంది మహిళలు ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా లబ్ధిపొందుతున్నారు. శిక్షణ వ్యవధి 45, 60, 90 రోజులు గా ఎంపిక చేసుకునే వీలుంది. కనీసం 75% బయోమెట్రిక్ హాజరు (%బీ%ా%) కలిగి ఉండాల్సిన అవసరం ఉంది. ఈ కేంద్రాలలో శుభ్రమైన విశ్రాంతి గదులు, తాగునీటి సదుపాయం, సరైన వెలితీ మరియు లైటింగ్ వంటి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించబడ్డాయి. అంతేగాక, శిక్షణా కార్యక్రమాన్ని ఫోటో డాక్యుమెంటేషన్, సెషన్ లాగ్స్, కేంద్రాల వారీగా పురోగతి ట్రాకింగ్ ద్వారా డిజిటల్గా పర్యవేక్షించనున్నారు. శ్రీ సత్యసాయి జిల్లావ్యాప్తంగా చూస్తే, మొత్తం 59 ఉచిత శిక్షణా కేంద్రాలు నడుస్తున్నాయి. ఇప్పటివరకు 17,134 దరఖాస్తులు స్వీకరించబడి, వాటిలో 4,028 దరఖాస్తులు ధృవీకరించబడ్డాయి, మొత్తం 8,097 మంది మహిళలకు లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్, చిలకం మధుసూదనరెడ్డి గార్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నైపుణ్యాభివృద్ధి చర్యలు సరికొత్త సామాజిక న్యాయ శకాన్ని ప్రారంభిస్తున్నాయి. మహిళలు తమ కుటుంబాలకు బలమైన మార్గదర్శకులుగా మారాలన్న సంకల్పంతో ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నానికి మేము పూర్తి మద్దతు ఇస్తున్నాం అని వెల్లడించారు. ధర్మవరంలో మొదలైన ఈ శిక్షణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాకుండా, కూటమి నాయకులు కలిసి చేసిన ప్రారంభంతో రాజకీయ ఐక్యతతో అభివృద్ధికి నాంది అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ కోఆర్డినేటర్ రవి నాయక్, జానకి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఎంపీడీవో సాయి మనోహర్, పట్టణ అధ్యక్షులు

# కరీంనగర్ టూ తిరుమల.? తక్కువ ఖర్చుతో నయా టూర్ ప్యాకేజ్ మీ కోసమే..







మీరు కరీంనగర్ నుంచి తిరుమల శ్రీవారి దర్శనం కోసం ప్లాన్ చేస్తున్నారా.? కానీ ఖర్చు విషయంలో వెనకాడుతున్నారా.? అయితే దిగులు పడాల్సిన అవసరం లేదు. మీ కోసం ఇండియన్ రైల్వే కాటరింగ్ అండ్ టూరిజం కార్పోరేషన్ (%×=జుజ%) బడ్జెట్ టూర్ ప్యాకేజ్ ప్రకటించింది. మరి ఆ ప్యాకేజీ వివరాలు ఏంటి.? ఈరోజు మనం తెలుసుకుందాం.. ఐఆర్సిటిసి ప్రకటించిన ప్యాకేజీ పేరు కరీంనగర్ నుండి తిరుపతి. దీని %జూ=005జూ%. ఈ టూర్ ప్యాకేజీలో తిరుపతి, శ్రీ కాళహస్తి కవర్ అవుతాయి. అయితే ఈ టూర్ ప్రతి గురువారం మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ టూర్ రైలు ద్వారా కొనసాగుతుంది. ఈ యాత్ర మొత్తం 3 రాత్రులు, 4 రోజులు ఉంటుంది.


ఈ టూర్ ప్యాకేజీ తొలిరోజు సాయంత్రం 07:19 గంటలకు కరీంనగర్ రైల్వే స్టేషన్ నుంచి కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొనసాగుతుంది. 08:05 గంటలకు పెద్దపల్లి, 09:15 గంటలకు వరంగల్, 11:00 గంటలకు ఖమ్మంలో బోర్డింగ్ పాయింట్స్ ఉన్నాయి.

ఓవర్ నైట్ జర్నీ చేసిన తర్వాత రెండవ రోజు తిరుపతికి ఉదయం 07.50 గంటలకు చేరుకుంటారు. వెంటనే హోటల్‌లో చెక్ ఇన్ అవుతారు. ఫ్రెష్ అయిన తర్వాత, తిరుచానూరు పద్మావతి, శ్రీ కాళహస్తి ఆలయాలు దర్శించుకొని హోటల్‌కు తిరిగి వస్తారు. రాత్రికి తిరుపతిలో బస చేస్తారు.

మూడవ రోజు తెల్లవారుజామున 02:30 గంటలకు హోటల్ నుంచి బయలుదేరి ఉచిత క్యూ దర్శనం కోసం తిరుమలలో దిగుతారు. మధ్యాహ్నం దర్శనం పూర్తయిన తర్వాత హోటల్‌లో చెక్ అవుట్ చేసి సాయంత్రం తిరుపతి రైల్వే స్టేషన్‌కు చేరుకొని కరీంనగర్ తిరుపతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో రాత్రి 08:15 గంటలకు రిటర్న్ జర్నీ ఉంటుంది. తర్వాతి రోజు ఉదయం 03:26 గంటలకు ఖమ్మం, 04:41 గంటలకు వరంగల్, 05:55 గంటలకు పెద్దపల్లి, 08:40 గంటలకు కరీంనగర్ చేరుకుంటారు. దీంతో టూర్ పూర్తి అవుతుంది.

ఈ టూర్ ప్యాకేజి స్లీపర్, థర్డ్ ఏసి అందుబాటులో ఉంటాయి. ధరల విషయానికి వస్తే స్టాండర్డ్ (స్లీపర్) సింగిల్ షేరింగ్ కోసం రూ. 12120, ట్విన్ షేరింగ్ అయితే రూ. 9030, ట్రిపుల్ షేరింగ్ రూ. 7250, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 4790, విత్ అవుట్ బెడ్ రూ. 3730గా ఉంది. అలాగే కంఫర్ట్ (థర్డ్ ఏసి)గాను సింగిల్ షేరింగ్ కోసం రూ. 14030, ట్విన్ షేరింగ్ అయితే రూ. 10940, ట్రిపుల్ షేరింగ్ రూ. 9160, 5-11 సంవత్సరాలు పిల్లలకు విత్ బెడ్ రూ. 6700, విత్ అవుట్ బెడ్ రూ. 5640గా నిర్ణయించారు.

# పాము కాటు వేస్తే పోరపాటున కూడా ఇలా చేయవద్దు.. ప్రాణాలు పోవచ్చు సుమా..




వర్షాకాలంలో పాములు తమ పుట్టల నుంచి బయటకు వచ్చి.. ఆశ్రయం కోసం పిలవని అతిథులుగా ఇంటిలోకి కూడా చేరుకుంటాయి. ముఖ్యంగా గ్రామీణప్రాంతం వారు ఈ సీజన్ లో పాములతో సహవాసం చేయాల్సిందే. ఒకొక్కసారి పాములు కాటు వేస్తాయి. అయితే ఇలా విషపూరితమైన పాము కాటు వేసిన తర్వాత ప్రతి నిమిషం విలువైనదని గుర్తుంచుకోవాలి. వెంటనే ప్రాథమిక చికిత్స అందించడం వలన ప్రాణాలను కాపాడవచ్చు. వంటింటి చిట్కాలను పాటిస్తూ ఆస్పత్రికి తీసుకెళ్లడంలో ఆలస్యం చేయవద్దు లేదా సమయాన్ని వృధా చేయవద్దు. సరైన సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చు. వర్షాకాలంలో ముఖ్యంగా పచ్చదనం ఎక్కువగా ఉండే గ్రామీణ, కొండ ప్రాంతాలలో పాము కాటు కేసులు పెరుగుతాయి. భారతదేశంలో పాము కాటు తీవ్రమైన ప్రజారోగ్య సమస్య. %ఔనూ% నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 4.5 నుంచి 5.4 మిలియన్ల మంది పాములు కాటుకు గురవుతున్నారు. వీటిలో 1.8 నుంచి 2.7 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఈ మరణాలు విషపూరితమైన పాముల కాటు ప్రభావం వల్ల సంభవిస్తున్నాయి. ప్రపంచంలోనే పాము కాటు వలన భారతదేశంలో అత్యధిక మరణాలు సంభవిస్తున్నాయి. భారతదేశంలో పాము కాటు కారణంగా ఏటా దాదాపు 1.2 మిలియన్ల మంది మరణిస్తున్నారు. అంటే ప్రతి సంవత్సరం దాదాపు 58,000 మరణాలు నమోదవుతున్నాయి. భారత్ సీరమ్స్ అండ్ వ్యాక్సిన్స్ లిమిటెడ్, మ్యాన్‌కైండ్ ఫార్మా లిమిటెడ్ ప్రకారం.. భారతదేశంలో 90 శాతం మందిని నాలుగు రకాల పాములే కాటు వేస్తున్నాయి. అంటే కట్లపాము, నాగుపాము, ఇండియన్ కోబ్రా, రస్సెల్స్ వైపర్ వంటి పాములు కాటు వేస్తున్నాయి. ఈ రోజు పాము కరిస్తే తక్షణం ఎలా చికిత్స అందించాలో తెలుసుకుందాం..

### పాము కాటు వేస్తే ఏమి చేయాలంటే

పాము విషం శరీరంలోని అనేక భాగాలను దెబ్బతీస్తుంది. ఇది రక్తస్రావం, పక్షవాతం, మూత్రపిండాల వైఫల్యం, గుండెపోటు, కండరాల విచ్ఛిన్నం, మరణానికి కూడా కారణమవుతుంది. అటువంటి పరిస్థితిలో పాము కరచిన వెంటనే బాధితుడిని సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడం చాలా ముఖ్యం. వెంటనే యాంటీ-వెనమ్ ఇవ్వాలి. శరీరంలోని విషం ప్రభావాన్ని తగ్గించి ప్రాణాలను కాపాడుతుంది. ఈ చికిత్స సురక్షితమైనది. పాము కాటు వేసినప్పుడు వంటింటి చిట్కాలను అనుసరిస్తూ బాధితుడికి ఆస్పత్రికి తీసుకుని వెళ్ళడం ఆలస్యం చేస్తే.. అతని పరిస్థితి దిగజారి ప్రాణాలు పోయే అవకాశం కూడా ఉంది.

### పాము కాటుకు ప్రథమ చికిత్స

పాము కాటు వేసిన వెంటనే ఏమి చేయాలంటే.. ముందు భయపడవద్దు. ప్రశాంతంగా ఉండాలి. శరీర కదలికలను తగ్గించాలి. ఎందుకంటే శరీరం కదులుతూ ఉంటే విషం శారీరం అంతా వ్యాపిస్తుంది. బాధితుల శరీరం మీద ఉన్న నగలు లేదా బిగుతుగా ఉండే దుస్తులు ధరిస్తే.. వాటిని వెంటనే తీసివేయండి. పాము కాటు వేసిన భాగాన్ని కిందకు వేలదీయండి. రోగిని ఎడమ వైపుకు పడుకోబెట్టి.. కుడి కాలును వంచి.. తలను చేతితో ఆసరాగా ఉంచాలి. వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్ళండి.

### పాము కాటు తర్వాత పొరపాటున కూడా ఈ పనులు చేయవద్దు

కాటు వేసినప్పుడు కల్గిన గాయాన్ని కడగకండి. కరిచిన భాగంపై గట్టిగా కట్టు కట్టకండి. మంచు లేదా చల్లని వస్తువులను పూయకండి. గాయాన్ని కోయకండి లేదా విషం నోటితో పీల్చకండి. మద్యం లేదా కెఫిన్ ఉన్న వస్తువులను తినకండి. సొంతంగా మందులు తీసుకోకండి. ఎక్కువగా నడవడం లేదా పరిగెత్తడం మానుకోండి. పామును చంపడానికి లేదా పట్టుకోవడానికి ప్రయత్నించకండి. వంటింటి చిట్కాలపై ఆధారపడకండి.



### ఏ విషయాలను గుర్తుంచుకోవాలంటే

గ్రామీణ ప్రాంతాల్లోనే ఎక్కువగా పాము కాటు కేసులు నమోదు అవుతాయి. దాదాపు 60-80% కేసులలో పాములు పాదాల మీద లేదా చీలమండలపై కాటు వేస్తాయి. పొలాల్లో పనిచేసేటప్పుడు ఎల్లప్పుడూ బూట్లు ధరించండి. ఇళ్లలో దీపాలు వెలిగించండి. పాములు రాకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచండి. వర్షాకాలంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోండి.

## వీకెండ్ టూర్ ప్లాన్ చేస్తున్నారా..? హైదరాబాద్ నుండి వన్ డే ట్రిప్..

# ఈ టూర్‌తో బోలెడంతా ఆరోగ్యం మీ సొంతం..!




అనంతగిరి హిల్స్.. హైదరాబాద్‌కు అతి చేరువలో ఉన్న అత్యంత అందమైన కొండ ప్రాంతాల్లో ఇది ఒకటి. ఈ ప్రదేశం దట్టమైన అడవులు, జలపాతాలు, కాఫీ తోటలు, పచ్చని లోయలతో నిండి ఉంటుంది. నగర జీవన హడావిడి నుండి దూరంగా, ప్రకృతి సౌందర్యంలో మునిగిపోవాలనుకునే వారికి అనువైన గమ్యస్థానం. హైదరాబాద్‌కు చాలా దగ్గర ఉంటుంది. కాబట్టి..రోడ్డు మార్గంలో వెళితే సుమారు 2-2.5 గంటల ప్రయాణంలో ఇక్కడికి చేరుకోవచ్చు. ఒక్క రోజులో ఈ ట్రిప్ ఎంజాయ్ చేసి రావొచ్చు. వికారాబాద్ జిల్లాలోని ఈ అనంతగిరి కొండలు దట్టమైన అడవులు, కొండలతో నిండి ఉంటుంది. ఇక్కడ ట్రెక్కింగ్ చేయడానికి చాలా అనుకూలమైన ప్రదేశాలు ఉన్నాయి. అనంత పద్మనాభ స్వామి ఆలయం నుండి కొండ శిఖరం వరకు ట్రెక్కింగ్ చేయడం ప్రతి ఒక్కరికీ మర్చిపోలేని అనుభూతినిస్తుంది. .

ఈ ట్రెక్కింగ్ సమయంలో.. మీరు పురాతన గుహలు, చిన్న చిన్న జలపాతాలు, సుందరమైన దృశ్యాలు కనువిందు చేస్తాయి. అందమైన అనంతగిరి కొండల్లో ఆధ్యాత్మికతకు నిలయమైన పద్మనాభ ఆలయం కూడా ఉంటుంది. ఎటుచూసిన పచ్చటి ఔషధ మొక్కలు మంచి సువాసనను వెదజల్లుతుంటాయి. అందుకే సీజన్ ఏదైనా సరే.. వేలాది మంది పర్యాటకులు అనంతగిరి అందాలను చూసేందుకు ఇక్కడకు వస్తుంటారు. మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యాన్ని కూడా ప్రసాదిస్తున్నాయి.

అనంతగిరి హిల్స్‌లో చిన్న చిన్న జలపాతాలు, వ్యూ పాయింట్లు కూడా ఉన్నాయి. ఇక్కడి వచ్చే పర్యాటకులకు ఫోటోలు తీసుకునేందుకు అద్భుతమైన ప్రదేశాలు. ఇక సూర్యాస్తమయ దృశ్యాలు ఇక్కడ నుండి చూడటానికి అద్భుతంగా ఉంటాయి.

అనంతగిరి కొండలపై మానవాళికి ఉపయోగపడే ఎన్నో రకాల ఔషధ గుణాలు కలిగిన మొక్కలు సహజ సిద్ధంగా పెరుగుతున్నాయి. వీటి సంరక్షణకు ఫారెస్టు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

అనంతగిరికి వచ్చే దారిలో 1200 ఎకరాల విస్తీర్ణంలో ఔషధ వనాన్ని నిర్మించారు. సుమారు 30 రకాల ఔషధ మొక్కలను అక్కడ ప్రత్యేకించి నాటారు. ఇకపోతే, అనంతగిరి హిల్స్‌కు హైదరాబాద్ నుండి 163 రోడ్డు మార్గం ద్వారా సులభంగా చేరుకోవచ్చు. రోడ్డు ఇరుపక్కలా పచ్చని పొలాలు, చిన్న గ్రామాలు, కొండల మధ్య గుండా వెళుతుంది. మీరు సొంత వాహనంలో లేదా టాక్సీ ద్వారా కూడా ఇక్కడికి ప్రయాణించవచ్చు. బస్సు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. కానీ సౌలభ్యం కోసం కారు లేదా బైక్ ఉత్తమం. అంతేకాదు.. వర్షాలు పడ్డాయి. పచ్చగా మారి మరింత అందంగా కనిపిస్తుంటుంది..అందుకే ఇప్పుడే అనంతగిరి హిల్స్ ట్రిప్‌కి ప్లాన్ చేసుకోండి.

## అబ్బ.. కారంగా ఉంటాయని దూరం పెట్టేరు.. ప్రయోజనాలు తెలిస్తే అస్సలు వదిలిపెట్టరు..



మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. మనం తరచుగా చాలా వంటకాల్లో పచ్చి మిరపకాయలను కారపు రుచిని జోడించడానికి ఉపయోగిస్తాము.. కానీ కొంతమంది దానిని పచ్చిగా కూడా తీసుకుంటారు. కానీ కొంతమందికి మిరపకాయ రుచి చూడగానే నోరు మండడం ప్రారంభమవుతుంది. కానీ అలాంటి కారంగా ఉండే పదార్థం మన ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందని తెలిస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు.. అవును పచ్చి మిరపకాయ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయల్లో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి బరువు తగ్గడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి.. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడాని సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి పచ్చి మిరపకాయ పేరు వింటేనే.. చాలా మంది భయపడతారు.. దీని మంట నషాళానికి ఎక్కుతుంది. ఎందుకంటే కారంగా ఉండటం వల్ల దానికి చాలా మంది దూరంగా ఉంటారు. అయితే.. దాని పోషక విలువలు గురించి తెలిస్తే.. అస్సలు వదిలిపెట్టరని.. మీరు అనుకున్నదానికంటే ఎక్కువగా ఉంటాయని పేర్కొంటున్నారు ఆరోగ్య నిపుణులు.. పచ్చి మిరపకాయ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి..

### పచ్చి మిరపకాయలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

చర్మం ఆరోగ్యం మెరుగుపడుతుంది  అందం పెరుగుతుంది: పచ్చి మిరపకాయలు విటమిన్ సి గొప్ప వనరుగా పరిగణిస్తారు. దీనితో పాటు ఇందులో బీటా-కెరోటిన్ కూడా ఉంటుంది.. ఈ రెండు పోషకాలు మన చర్మానికి మేలు చేస్తాయి. ఇది చర్మం మెరుపు, బిగుతు, మెరుగైన ఆకృతిని నిర్వహించడంలో సహాయపడుతుంది. ఐరన్ సమృద్ధిగా ఉంటుంది: పచ్చి మిరపకాయలలో కూడా చాలా ఐరన్ ఉంటుంది. ఇది మన శరీరంలో రక్త ప్రసరణను పెంచడానికి చాలా ముఖ్యమైనది. దీని కారణంగా, మన శరీరానికి శక్తి లభిస్తుంది.. శరీరం చురుకుగా ఉంటుంది.. దీంతో మీరు ఎలాంటి అలసటను ఎదుర్కోవాల్సిన అవసరం ఉండదు.. ఇనుము మన చర్మానికి కూడా మేలు చేస్తుంది.. ఇంకా బ్రెయిన్ ను చురుకుగా ఉంచుతుంది.. శరీర ఉష్ణోగ్రత నియంత్రించబడుతుంది: పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం కనిపిస్తుంది. ఇది మెదడులోని హైపోథాలమస్ శీతలీకరణ కేంద్రాన్ని చురుగ్గా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రణలో ఉంచుతుంది. భారతదేశం వంటి వేడి దేశాల ప్రజలకు పచ్చి మిరపకాయలను నమలడం ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు నిపుణులు.. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: పచ్చి మిరపకాయల్లో విటమిన్ సి ఉండటం వల్ల, ఇది మన శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.. ఇంకా ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. ఇన్ఫెక్షన్ కారణంగా జలుబు %-% దగ్గుతో బాధపడేవారికి, పచ్చి మిరపకాయలు దివ్యౌషధం కంటే తక్కువ కాదు.. ఎందుకంటే ఇది శ్లేష్మాన్ని పలుచన చేస్తుంది.

## డయాబెటిస్ రోగులకు అలర్ట్.. ఇలాంటి తప్పులు చేశారో షుగర్ అస్సలు కంట్రోల్ కాదు..




డయాబెటిస్ అనేది ఒక వ్యాధి.. దీనిని సకాలంలో నియంత్రించకపోతే శరీరంలోని అనేక భాగాలు నెమ్మదిగా దెబ్బ తింటాయి. దీనికి కారణం కేవలం వ్యాధి మాత్రమే కాదు, మనం రోజూ చేసే కొన్ని చిన్న చిన్న తప్పులు.. వీటిని మనం తరచూ విస్మరించడం వల్ల మరింత ప్రమాదంలో పడతామని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. ప్రస్తుత కాలంలో మధుమేహం కేసులు భారీగా పెరుగుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో జీవనశైలి, మనం తీసుకునే ఆహారం పై దృష్టిసారించడం మంచిది.. దీంతో రక్తంలో చక్కెర శాతాన్ని అదుపులో ఉంచుకోవచ్చంటున్నారు వైద్యనిపుణులు.. అయితే.. డయాబెటిస్ రోగులకు అతిపెద్ద సవాలు రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకోవడం.. తరచుగా ప్రజలు మందులు తీసుకుంటారు.. వారి ఆహారంపై కూడా శ్రద్ధ చూపుతారు.. కానీ ఇప్పటికీ వారి చక్కెర స్థాయి కొన్నిసార్లు అమాంతం పెరుగుతుంది.. కొన్నిసార్లు అకస్మాత్తుగా తగ్గుతుంది. ఈ పరిస్థితి.. చికిత్స లేకపోవడం వల్ల మాత్రమే కాదు, జీవనశైలి, అలవాట్లలో కొన్ని చిన్న తప్పుల వల్ల వస్తుంది. రక్తంలో చక్కెర ఎందుకు అదుపులో ఉండదు.. ఇది ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకుందాం.. రక్తంలో చక్కెర నియంత్రణలో లేకపోతే, ఔషధం మార్చడం ఒక్కటే పరిష్కారం కాదు. మీ జీవనశైలి, ఆహారం, ఒత్తిడి స్థాయి %-% కార్యాచరణపై శ్రద్ధ చూపడం ముఖ్యం. ఈ సాధారణ తప్పులను నివారించడం ద్వారా, మీరు చక్కెర స్థాయిని నియంత్రించడమే కాకుండా, మధుమేహం సమస్యల నుండి కూడా మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. మీరు రక్తంలో చక్కెరను నియంత్రించడానికి కూడా ప్రయత్నిస్తుంటే, ఈ సాధారణ తప్పులను నివారించడం చాలా ముఖ్యం..

### సక్రమంగా తినకపోవడం  ఆహార ప్రణాళికను పాటించకపోవడం

మధుమేహంలో సమయానికి, సమతుల్య పద్ధతిలో తినడం చాలా ముఖ్యం. చాలా మంది మందులపై ఆధారపడతారు.. దీంతో ఏదైనా తినవచ్చని అనుకుంటారు.. కానీ ఇది అతిపెద్ద తప్పు. కొన్నిసార్లు ఎక్కువసేపు ఆకలితో ఉండటం లేదా ఒకేసారి ఎక్కువగా తినడం రెండూ రక్తంలో చక్కెరను పెంచుతాయి. తెల్ల రొట్టె, బియ్యం, స్వీట్లు, ప్యాక్ చేసిన ఆహారాన్ని నివారించండి.

### వ్యాయామం లేకపోవడం లేదా చాలా తక్కువ కదలికలు

రక్తంలో చక్కెర నియంత్రణలో శారీరక శ్రమ ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీరు రోజంతా కూర్చుని ఎటువంటి వ్యాయామం చేయకుండా ఉంటే, శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వం తగ్గుతుంది. ప్రతిరోజూ 30 నిమిషాల నడక, యోగా లేదా తేలికపాటి వ్యాయామం కూడా చక్కెర స్థాయిలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

### మందులు సకాలంలో తీసుకోకపోవడం లేదా వాటిని మీరే మార్చుకోకపోవడం

చాలా మంది వైద్యుడిని సంప్రదించకుండానే ఔషధం తీసుకోవడం లేదా మోతాదు పెంచడం లేదా తగ్గించడం మర్చిపోతారు. ఇది అకస్మాత్తుగా చక్కెర స్థాయిని పెంచవచ్చు లేదా తగ్గించవచ్చు. కొన్నిసార్లు ఇంటి నివారణల కోసం ప్రజలు ఔషధం తీసుకోవడం మానేస్తారు.. ఇది ప్రమాదకరం కావచ్చు.

### నిద్ర లేకపోవడం  ఎక్కువ ఒత్తిడికి గురికావడం

మానసిక ఒత్తిడి నిద్ర లేకపోవడం వల్ల మధుమేహం మరింత తీవ్రమవుతుంది. మీరు ఒత్తిడికి గురైనప్పుడు, శరీరంలో కార్టిసాల్ హార్మోన్ పెరుగుతుంది. ఇది రక్తంలో చక్కెరను పెంచుతుంది. ప్రతిరోజూ 7-8 గంటల నిద్ర, ధ్యానం వంటి పద్ధతులు ఒత్తిడిని తగ్గిస్తాయి.

### రక్తంలో చక్కెరను క్రమం తప్పకుండా పర్యవేక్షించకపోవడం

మీరు డయాబెటిక్ రోగి అయితే, వారానికి కనీసం 2-3 సార్లు మీ చక్కెర స్థాయిని తనిఖీ చేసుకోవడం ముఖ్యం. చాలా సార్లు ప్రజలు ఏవైనా లక్షణాలు కనిపించే వరకు వారి రక్తంలో చక్కెరను తనిఖీ చేసుకోరు. కానీ ఎటువంటి లక్షణాలు లేకుండా కూడా రక్తంలో చక్కెర ఎక్కువగా లేదా తక్కువగా ఉండవచ్చు.. కావున ఎప్పటికీ తనఖీలను మర్చిపోవద్దు..

### తగినంత నీరు తాగకపోవడం  అధిక చక్కెర పానీయాలు తీసుకోవడం

తక్కువ నీరు త్రాగడం వల్ల శరీరం డీహైడ్రేట్ అవుతుంది. రక్తంలో గ్లూకోజ్ పరిమాణం పెరుగుతుంది. అలాగే, చాలా మంది పండ్ల రసాలు ఆరోగ్యకరమైనవని భావించి తాగుతారు.. అయితే వాటిలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది.. ఇది చక్కెర స్థాయిని పెంచుతుంది.

### డాక్టర్ నుండి క్రమం తప్పకుండా ఫాలో-అప్ తీసుకోకపోవడం..

మీరు చాలా కాలంగా డయాబెటిక్ రోగి అయితే, మందులతోనే కాకుండా క్రమం తప్పకుండా తనిఖీ చేయడం ద్వారా కూడా నియంత్రణ సాధ్యమవుతుంది.  లిపిడ్ ప్రొఫైల్  మూత్రపిండాల పనితీరు వంటి పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకోవడం ముఖ్యం.. రక్తంలో చక్కెర శాతం పెరిగినా.. లేదా తగ్గినా.. వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందండి..

## స్టాక్ మార్కెట్లలో రికవరీ 1961 పాయింట్ల వృద్ధితో సెన్సెక్స్ 24 వేలకు చేరువలో నిఫ్టీ



అదానీ గ్రూపుపై అమెరికాలోని న్యూయార్క్ కోర్టులో ప్రాసిక్యూటర్ల అభియోగాల నేపథ్యంలో గురువారం నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు శుక్రవారం పుంజుకున్నాయి. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1961.32 పాయింట్లు (2.54 శాతం) పుంజుకుని 79,117.11 పాయింట్లకు చేరుకున్నది. మరోవైపు ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 555 పాయింట్లు (2.38 శాతం) లబ్ధితో 23,905 పాయింట్ల వద్ద స్థిర పడింది. దీంతో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.7.2 లక్షల కోట్లు పెరిగి రూ.432.55 లక్షల కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ లతోపాటు టీసీఎస్, భారతీ ఎయిర్ టెల్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభాలతో ముగిశాయి. నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంకు, నిఫ్టీ రియాల్టీ ఇండెక్సులు దాదాపు మూడు శాతం పుంజుకున్నాయి. బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ, ఐటీ, మెటల్, హెల్త్ కేర్, ఆయిల్ అండ్ గ్యాస్ ఇండెక్సులు 1-2 శాతం మధ్య లాభ పడ్డాయి. ఈ నెల 16తో ముగిసిన వారానికి అమెరికాలో నిరుద్యోగిత 6,000 తగ్గి ఏడు నెలల కనిష్టానికి పడిపోయింది. అమెరికాలో హెల్తీ లేబర్ పరిస్థితులు భారత ఐటీ కంపెనీలకు లబ్ధి చేకూరుస్తాయి. అదానీ గ్రూపు షేర్లు ఆరు శాతం వరకూ తిరిగి పుంజుకున్నాయి. అంబుజా సిమెంట్ ఆరుశాతం, ఏసీసీ 4 శాతం, అదానీ ఎంటర్ ప్రైజెస్ 2.5 శాతం, ఇతర సంస్థలు 1-2 శాతం మధ్య పుంజుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పరిస్థితులతోపాటు మహారాష్ట్రలో మహాయుతి కూటమి అధికారంలోకి వస్తుందన్న అంచనాలు ఇన్వెస్టర్లలో సెంటిమెంట్ బలోపేతం చేశాయి. ఇక ప్రభుత్వ రంగ బ్యాంకులు %-% ఎస్బీఐ, బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ స్టాక్స్.. రికవరీకి దోహద పడ్డాయి.

## ఉద్యోగులకు షాక్ 500 మందిపై వేటుకు సిద్ధమైన ఓలా ఎలక్ట్రిక్



ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్ తన ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. పేలవమైన సేల్స్?, సర్వీసింగ్‌పై కస్టమర్ల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న తరుణంలో కొలువుల కోతకు సిద్ధమైంది. సంస్థలో పనిచేస్తున్న దాదాపు 500 మందిపై వేటు వేయాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. లాభాల మార్జిన్, లాభదాయకతను మెరుగుపరచడం కోసం పునర్నిర్మాణంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అంతేకాకుండా కార్యకలాపాల సామర్థ్యాన్ని కూడా పెంచేందుకు చర్యలు అవసరమని కంపెనీ భావిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. కాగా, ప్రస్తుతం ఓలా ఎలక్ట్రిక్ పలు వివాదాలతో సతమతమవుతోన్న విషయం తెలిసిందే. సంస్థ కార్యకలాపాలు, సేవలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వినియోగదారుల హక్కులు ఉల్లంఘన, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య పద్ధతులు అనుసరిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. ఈ విషయంపై సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ అథారిటీ ఓలా ఎలక్ట్రిక్‌కు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. అంతేకాదు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో కమెడియన్ కునాల్ కమ్రా, భవీశ్ అగర్వాల్ మధ్య వివాదం కూడా నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలో సంస్థ లేఆఫ్స్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## జియో, ఎయిర్‌టెల్‌లకు షాక్

### సెప్టెంబర్‌లో కోటి మంది మొబైల్ కస్టమర్లు గుడ్‌బై
### బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ పరిధిలోకి మరో 8.5 లక్షలు

ప్రైవేట్ టెలికం దిగ్గజాలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. టారిఫ్‌లను పెంచిన నాటి నుంచి వరుసగా మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోతున్న రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలకు సెప్టెంబర్ నెలలోనూ ఏకంగా కోటి మంది వైర్‌లెస్ సబ్‌స్క్రైబర్లు కోల్పోయారు. ఇదే సమయంలో ప్రభుత్వరంగ సంస్థ బీఎస్ఎన్ఎల్‌కు మాత్రం 8.5 లక్షల మంది మొబైల్ యూజర్లు చేరారని టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ తాజాగా వెల్లడించింది.




సెప్టెంబర్ నెలలో రిలయన్స్ జియో 79.69 లక్షల మంది మొబైల్ సబ్‌స్క్రైబర్లను కోల్పోగా, భారతీ ఎయిర్‌టెల్ 14.34 లక్షల యూజర్లు, వొడాఫోన్ ఐడియా నెట్‌వర్క్ నుంచి 15.53 లక్షల మంది వెళ్లిపోయారు. సెప్టెంబర్ చివరి నాటికి జియో మొబైల్ సబ్‌స్క్రైబర్లు 46.37 కోట్లు, ఎయిర్‌టెల్‌కు 38.34 కోట్లు, వొడాఫోన్ ఐడియా 21.24 కోట్ల మంది ఉన్నారు. అలాగే ఇదే సమయంలో బీఎస్ఎన్ఎల్ నెట్‌వర్క్ కింద 9.18 కోట్ల మంది ఉన్నారు. జూలై నెలలో మొబైల్ టారిఫ్ చార్జీలను 10-27 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రైవేట్ టెలికం దిగ్గజాలు ప్రకటించాయి. దీంతో మొబైల్ కస్టమర్లు బీఎస్ఎన్ఎల్ బాట పట్టారు.

## అదానీపై యూఎస్ కేసు ఎఫెక్ట్ రూ.5.27 లక్షల కోట్లు మదుపర్ల సంపద ఆవిరి



అదానీ గ్రూప్ స్టాక్స్ పతనం ప్రభావంతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లలో మదుపర్లు రూ.5.27 లక్షల కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ కోల్పోయారు. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 422.59 పాయింట్లు (0.54 శాతం) కోల్పోయి 77,155.79 పాయింట్ల వద్ద ముగిసింది. అంతర్గత ట్రేడింగ్‌లో బీఎస్ఈ సెన్సెక్స్ 775.65 పాయింట్లు నష్టపోయి 76,802.73 పాయింట్ల కనిష్టానికి చేరుకున్నది. ఫలితంగా బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5,27,767.57 కోట్లు నష్టపోయి రూ.4,25,38,908.01 (5.04 లక్షల కోట్ల డాలర్లు) కోట్లకు పడిపోయింది. సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఆమోదించేందుకు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల అధికారులకు సుమారు రూ.2200 కోట్ల ముడుపులు ఇచ్చారని యూఎస్ న్యూయార్క్ కోర్టులో గౌతం అదానీపై కేసు నమోదు కావడంతో అదానీ పోర్ట్స్ షేర్ 13.53 శాతం నష్టపోయింది. అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ పోర్ట్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ భారీగా పతనం అయ్యాయి. వీటితోపాటు ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ భారీగా నష్టపోయాయి. మరోవైపు పవర్ గ్రిడ్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు లాభ పడ్డాయి. ఇదిలా ఉంటే విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మంగళవారం రూ.3,411.73 కోట్ల విలువైన షేర్లు విక్రయించడం కూడా ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను బలహీన పరిచింది. బీఎస్ఈ స్మాల్ క్యాప్ -100 0.67 శాతం, బీఎస్ఈ మిడ్ క్యాప్-100 0.37 శాతం నష్టపోయాయి. ఇక బీఎస్ఈ సర్వీసెస్ 4.14 శాతం, యుటిలిటీస్ 3.16 శాతం, కమొడిటీస్ 1.55 శాతం, ఆయిల్ అండ్ గ్యాస్ 1.45 శాతం, విద్యుత్ 1.34 శాతం, ఆటో 0.91 శాతం నష్టపోయాయి. మరోవైపు ఐటీ, రియాల్టీ, టెక్ ఇండెక్సులు లాభ పడ్డాయి. బీఎస్ఈలో 2,736 స్టాక్స్ నష్టపోగా, 1237 స్టాక్స్ లాభాలతో ముగిశాయి. మరో 92 స్టాక్స్ యధాతథంగా కొనసాగాయి.

## ఆల్‌టైమ్ కనిష్ఠానికి రుపీ



### మరో 8 పైసలు పతనం
### తొలిసారి 84.50 వద్దకు విలువ

డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ మళ్లీ క్షీణించింది. గురువారం మునుపెన్నడూ లేనివిధంగా ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. మరో 8 పైసలు నష్టపోయి తొలిసారి 84.50 వద్దకు చేరింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడి, అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన ముడి చమురు ధరలు, భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తకర పరిస్థితులు.. ఇలా అనేకాంశాలు ఫారెక్స్ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు ట్రేడర్లు విశ్లేషిస్తున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య తిరిగి ఉద్రిక్తతలు పెరుగుతుండటంతో అమెరికా డాలర్.. ఇన్వెస్టర్లకు సురక్షితంగా కనిపిస్తున్నదని చెప్తున్నారు. ఇక విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపరులు (ఎఫ్‌పీఐ), ముఖ్యంగా ఎఫ్ఐఐ తమ పెట్టుబడులను భారతీయ మార్కెట్ల నుంచి వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. ఇది కూడా రూపాయిపై ఒత్తిడిని పెంచిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. కాగా, రూపాయి విలువ మరింతగా పడిపోతే దేశీయ ఆర్థిక వ్యవస్థపై ఆ ప్రభావం పెద్దగానే ఉంటుందన్న ఆందోళనలు ఇప్పుడు ఆర్థిక నిపుణుల నుంచి వ్యక్తమవుతున్నాయి. దిగుమతులు భారమై ద్రవ్యోల్బణాన్ని ఎగదోసే వీలుందని హెచ్చరిస్తున్నారు.

### బంగారం లాంగ్ జంప్

బంగారం ధర ఒక్కరోజే భారీగా పెరిగింది. దేశీయ మార్కెట్‌లో గురువారం తులం రూ.1,400 ఎగిసింది. దీంతో ఢిల్లీలో 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పసిడి విలువ మళ్లీ రూ.80,000 మార్కును సమీపిస్తూ రూ.79,300 పలికింది. ఆభరణాల అమ్మకందారులు, ఇతర వ్యాపారుల నుంచి పెరిగిన డిమాండే కారణమని అఖిల భారత సరఫా అసోసియేషన్ చెప్తున్నది. ఇక హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.77,950గా నమోదైంది. 22 క్యారెట్ రూ.71,450 వద్ద ఉన్నది. ఇదిలావుంటే వెండి ధర ఢిల్లీలో రూ.93,000గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్స్ గోల్డ్ 2,695.40 డాలర్లుగా నమోదైంది. సిల్వర్ 31.53 డాలర్లు పలికింది. దీపావళి సమయంలో దేశీయంగా బంగారం ధర తులం ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.82,400 పలికిన విషయం తెలిసిందే. అయితే దేశ, విదేశీ పరిణామాల నడుమ రూ.5,500 మేర పడిపోయింది. ఇప్పుడు మళ్లీ పుంజుకుంటున్నది.

## మార్కెట్లకు అదానీ షాక్

### అమ్మకాల ఒత్తిడిలోకి మదుపరులు
### ఒక్కరోజే గ్రూప్ విలువ రూ.2.20 లక్షల కోట్లు ఆవిరి
### లంచం, నేరారోపణలతో 23% వరకు నష్టపోయిన కంపెనీల షేర్లు



సోలార్ పవర్ కాంట్రాక్టులు దక్కించుకోవడానికి అదానీ గ్రూప్‌పై వచ్చిన దాదాపు రూ.2,240 కోట్ల (265 మిలియన్ డాలర్లు) లంచం ఆరోపణలు గురువారం దేశీయ స్టాక్ మార్కెట్లను ఒక్కసారిగా కుదిపేశాయి. దీంతో అదానీ సంస్థల షేర్లన్నీ భీకర నష్టాలకు లోనయ్యాయి. ఫలితంగా ఈ ఒక్కరోజే రూ.2.20 లక్షల కోట్ల మదుపరుల సంపద ఆవిరైపోయింది. ఇది గత ఏడాది హిండెన్‌బర్గ్ రిపోర్ట్ కారణంగా గ్రూప్ సంస్థలకు వచ్చిన నష్టాల కంటే రెట్టింపునకుపైగా ఉండటం గమనార్హం. ఏడాది కనిష్ఠానికి.. ఈ కేసులో అమెరికాలో గౌతమ్ అదానీపై అరెస్ట్ వారెంట్ జారీ కావడంతో మదుపరులు ఆయనకు చెందిన కంపెనీల నుంచి పెట్టుబడుల ఉపసంహరణకు దిగారు. దీంతో ఆయా కంపెనీల షేర్ల విలువ వేగంగా పడిపోయింది. ఇలా మొత్తం 10 సంస్థల మార్కెట్ విలువ రూ.2,19,878.35 కోట్లు కరిగిపోయింది. ఈ క్రమంలో గడిచిన కొన్ని వారాలుగా భారీగా పుంజుకున్న అదానీ గ్రూప్ షేర్లకు గురువారం పెద్ద దెబ్బే తగ్గిలినైట్టెంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్ విలువ అత్యధికంగా 22 శాతానికిపైగా నష్టపోయింది.

### క్రెడిట్ రేటింగ్‌కు దెబ్బ

లంచాలకు సంబంధించి గౌతమ్ అదానీపై వచ్చిన నేరారోపణలు అదానీ గ్రూప్ క్రెడిట్ రేటింగ్‌ను ప్రభావితం చేస్తాయని క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ తెలిపింది. ఈ క్రమంలోనే ఇకపై అదానీ గ్రూప్ నిధుల సమీకరణకు వెళ్తే.. దాని సంస్థల ఆర్థిక స్థితిగతులను మదించేటప్పుడు ఆయా కంపెనీల్లోని పాలనాపరమైన అంశాలనూ తప్పకుండా లోతుగా పరిశీలిస్తామని గురువారం మూడీస్ స్పష్టం చేసింది. 'ముడుపులపై అదానీ గ్రూప్ చైర్మన్, ఇతర సీనియర్ అధికారులపై వచ్చిన నేరారోపణలు.. ఆ గ్రూప్ కంపెనీల రుణ పరపతిని దిగజారుస్తాయి' అని మూడీస్ రేటింగ్స్ పేర్కొన్నది.

### ఎల్ఐసీకి రూ.8,567 కోట్ల నష్టం

దేశీయ ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం ఎల్ఐసీకి గట్టి ఎదురుదెబ్బే తగిలింది. అదానీ గ్రూప్ సంస్థల్లో అత్యధికంగా పెట్టుబడులు పెట్టిన ఎల్ఐసీకి.. తాజా పరిణామాలతో ఏకంగా రూ.8,500 కోట్లకుపైగా నష్టం వాటిల్లింది మరి. ఏసీసీ లిమిటెడ్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ లిమిటెడ్, అంబుజా సిమెంట్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్‌లో 1.36 శాతం నుంచి 7.86 శాతం వరకు ఎల్ఐసీకి వాటాలున్నాయి. మంగళవారం స్టాక్ మార్కెట్ ముగిసే నాటికి రూ.54,861 కోట్లుగా ఉన్న అదానీ గ్రూప్ స్టాక్స్‌లో ఎల్ఐసీ పెట్టుబడులు.. గురువారం మార్కెట్ ముగిసే నాటికి రూ.46,294 కోట్లకు పరిమితమయ్యాయి.

### ఒత్తిడిలో ఫండ్స్

అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్స్ కంపెనీలు రూ.43వేల కోట్లకుపైగా పెట్టుబడులను పెట్టాయి. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన 10 అదానీ గ్రూప్ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ ఇండస్ట్రీకి చెందిన ఆస్తులు గత నెల అక్టోబర్ 31 నాటికి రూ.43,456 కోట్లుగా ఉన్నాయి. ఎన్‌డీటీవీ మినహా మిగతా అన్ని అదానీ సంస్థల్లో మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ఇన్వెస్ట్ చేశాయి. దీంతో ప్రస్తుతం ఈ పెట్టుబడులన్నీ తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి.

### తప్పించుకోలేడు..

గౌతమ్ అదానీ, మరికొందరిపై వచ్చిన నేరారోపణలు తీవ్రమైనవేనని, వీటివల్ల అదానీ గ్రూప్‌నకు ఆర్థికంగా, పరపతిపరంగా ఇబ్బందులు తప్పకపోవచ్చని న్యాయ నిపుణులు చెప్తున్నారు. ఈ వ్యవహారంలో సెటిల్మెంట్‌కు అవకాశాలున్నా.. అమెరికా కోర్టులోనే అదానీ గ్రూప్ పోరాడాల్సి ఉంటుందని అంటున్నారు. ఈ క్రమంలోనే గత ఏడాది హిండెన్‌బర్గ్ కేసులో భారతీయ కోర్టుల నుంచి వచ్చిన ఉపశమనం మాదిరే అమెరికా కోర్టుల నుంచీ వస్తుందనుకోవద్దని, అక్కడి చట్టాలు చాలాచాలా కఠినంగా ఉంటాయని పేర్కొంటున్నారు. లంచాల ఆరోపణల నుంచి తప్పించుకున్నా.. క్రిమినల్ ఆరోపణల నుంచి బయటపడటం అంత ఈజీ కాదని తెలియజేస్తున్నారు. ఇదిలావుంటే ఈ కేసులో అవసరమైన అన్ని న్యాయపరమైన చర్యలు, సహాయం తీసుకుంటామని, ఇవన్నీ నిరాధార ఆరోపణలేనని అదానీ గ్రూప్ అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

## లాభాల బాటలో యాపిల్ ఇండియా నికర లాభం ఎన్ని కోట్లంటే

ప్రపంచవ్యాప్తంగా యాపిల్ ఐ ఫోన్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ముఖ్యంగా భారతదేశంలోని ఎగువ మధ్యతరగతి యువత యాపిల్ ఫోన్లను వాడడానికి ఇష్టపడుతూ ఉంటారు. అలాగే భారత ప్రభుత్వం తీసుకున్న చర్యల కారణంగా యాపిల్ ఫోన్లను భారతదేశంలోనే రూపొందిస్తున్నారు. ఈ నేపథ్యంలో 2024 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఇండియా కళ్లు చెదిరే లాభాలను ఆర్జించింది. యాపిల్ ఇండియా లాభాల తాజా నివేదికల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. యాపిల్ ఇండియా మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.67,121.6 కోట్ల ఆదాయాన్ని నివేదించింది . ఐఫోన్ అమ్మకాలు పెరిగినందు వల్ల అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 36 శాతం పెరిగింది. 2023 ఆర్థిక సంవత్సరంలో వార్షిక లాభం రూ.2,229 కోట్ల నుంచి 2024 ఆర్థిక సంవత్సరానికి రూ.2,745 కోట్లకు పెరిగింది. టోఫ్లర్ షేర్ చేసిన కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం ఈ విషయం స్పష్టం అయ్యింది. తాజా జూలై-సెప్టెంబర్ త్రైమాసికంతో సహా యాపిల్ ఐఫోన్ అమ్మకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ విషయం తెలుస్తుందని నిపుణులు చెబుతున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో యాపిల్ ఆదాయం భారీగా



47.8 శాతం పెరిగి రూ.49,321 కోట్లకు చేరుకుంది. యాపిల్ 2025 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్‌లు, మ్యాక్, ఐ ప్యాడ్, వేరబుల్స్‌తో పాటు ఇతర సేవలతో యాపిల్ ఇండియా దాదాపు 11 బిలియన్ల డాలర్ల విక్రయాలను ఆర్జించే అవకాశం ఉందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. అయితే రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌కి సమర్పించిన వివరాల ప్రకారం యాపిల్ ఇండియాకు సంబంధించిన ఆదాయాలు ఇప్పటికీ సామ్‌సంగ్ ఎలక్ట్రానిక్స్ కంటే తక్కువగా ఉన్నాయి. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.03 ట్రిలియన్ల అమ్మకాలను సాధించింది. అంతకు ముందు సంవత్సరంలో రూ.98,924 కోట్లుగా ఉంది. సామ్‌సంగ్ 2024 ఆర్థిక సంవత్సరంలో సామ్‌సంగ్ లాభం రూ.8,188 కోట్లుగా ఉంటే అంతకు ముందు సంవత్సరంలో ? 3,452 కోట్ల నుంచి రెట్టింపు అయింది. ఐఫోన్ అమ్మకాలతో పాటుగా యాపిల్ సంస్థ పీసీ డీల్స్‌లో కూడా పెరుగుదలను చూస్తోంది. పెద్ద ఇన్ఫోటైన్‌మెంట్ డిస్‌ప్లేల ఆవశ్యకత ఆధారంగా ఐప్యాడ్‌ల పెరుగుదలను చూస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో యాపిల్ బాగా రాణిస్తోందని నిపుణులు చెబుతున్నారు. ఐఫోన్ షిప్‌మెంట్‌లు గత కొన్ని సంవత్సరాలుగా మంచి వృద్ధిని నమోదు చేశాయి. 2023లో 9.7 మిలియన్లకు చేరుకుంది. 2024లో 12 మిలియన్లకు పైగా చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు.

### టాప్‌గేర్‌లో ద్విచక్ర వాహనాల విక్రయాలు

## మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చిన పండగల సీజన్

దేశంలో ద్విచక్ర వాహనాల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నేటి కాలంలో బైక్ ప్రతి ఒక్కరికీ కనీస అవసరంగా మారింది. విద్యార్థులు, మహిళలు, పెద్దలు తమ అవసరాలకు తగినట్టుగా వీటిని కొనుగోలు చేస్తున్నారు. 2025 ఆర్థిక సంవత్సరంలో ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 11 నుంచి 14 శాతం వృద్ధిని సాధించాయి. ముఖ్యంగా పండగల సీజన్ లో చాలామంది మోటారు సైకిళ్లను కొనుగోలు చేశారు. పండగ సమయంలో వాహనాలు కొనుగోలు చేయడం మంచిదనే సెంటిమెంట్ తో పాటు వివిధ కంపెనీలు అందించిన ఆఫర్లు, తగ్గింపులు దీనికి కారణంగా మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. మన దేశంలో అక్టోబర్ 3 నుంచి నవంబర్ 13 వరకూ పండగల సీజన్ నడిచింది. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలన ప్రజలు పెద్ద ఎత్తున కొనుగోలు చేశారు. దీంతో దాదాపు 14 శాతం వృద్ధి నమోదైంది. వాహనాల విక్రయాలు భారీగా పెరగడానికి ప్రధాన కారణం పండగలు. మన దేశంలో పండగలకు చాలా ప్రత్యేకత ఉంటుంది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులను ఇంటికి ఆహ్వానించి ఘనంగా జరుపుకొంటాం. అదే సమయంలో కొత్త



వస్తువులను కొనుగోలు చేయడం మన సంప్రదాయం. దాని వల్ల మంచి జరుగుతుందని, పండగ సంతోషం గుర్తుండిపోతుందని నమ్ముతారు. ద్విచక్ర వాహనం అనేది నేడు కనీస అవసరంగా మారింది. ఇది లేకపోతే రోజు వారీ పనులు మందుకు సాగడం లేదు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో వేగంగా పనులు చేసుకోవడం చాలా అవసరం. దీంతో ప్రతి ఒక్కరూ వీటి కొనుగోలుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పండగ సీజన్ లో పాసింజర్ ద్విచక్ర వాహనాల రిటైల్ అమ్మకాలు 6 శాతం పెరిగాయి. మొత్తం 6.5 లక్షల యూనిట్ల విక్రయాలు జరిగాయి. అయితే పండగ సీజన్ లో రిటైల్ అమ్మకాలు బాగున్నప్పటికీ అధిక ఇన్వెంటరీ స్థాయితో పరిశ్రమ టోకు వాల్యూమ్ వృద్ధిని తగ్గించింది. ఇటీవల ముగిసిన పండగల సీజన్ ఆటోమోటివ్ పరిశ్రమకు ఉల్లాసాన్నిచ్చింది. చాలా విభాగాలలో వాహనాల విక్రయాలు జోరుగా సాగాయి. వాణిజ్య వాహనాలను మినహాయించి మిగిలినవి బలమైన పురోగతి సాధించాయి. గతేడాది అక్టోబర్ నెలలో 18.96 లక్షల యూనిట్లు అమ్ముడు కాగా.. ఈ సారి14.20 శాతం పెరిగాయి. మొత్తం 21.64 లక్షల యూనిట్లను వివిధ కంపెనీలు విక్రయించాయి. కార్లు, ఎస్ యూవీలతో పాటు ద్విచక్ర వాహనాల విక్రయాలు అత్యధిక స్థాయికి వెళ్లాయి. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ (ఎస్ఐఏఎం) నివేదిక ప్రకారం.. ఒక్క అక్టోబర్ నెలలోనే 3.93 లక్షల వాహనాలు అమ్ముడయ్యాయి. ద్విచక్ర వాహనాల పరిశ్రమకు పండగ సీజన్ కలిసి రావడంతో తయారీ దారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా దేశంలో ద్విచక్ర వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను ఈ అమ్మకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# స్పోర్ట్స్

## మనల్ని ఎవడ్రా ఆపేది అంటున్న టీమిండియా!



ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో దుమ్మురేపిన భారత్.. ఘనవిజయంతో 5 టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. బిగ్ విక్టరీ సాధించడంతో ఫుల్ కాన్ఫిడెన్స్‌తో లార్డ్స్ టెస్ట్ బరిలోకి దిగింది గిల్ సేన. గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ఈసారి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చేశాడు. అయితే రెండో టెస్ట్ రేంజ్‌లో మూడో టెస్ట్‌ను మొదలుపెట్టలేదు టీమిండియా. తొలి రోజు ఇంగ్లండ్‌ను చావుదెబ్బ తీయడంలో మన బౌలర్లు తడబడ్డారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన స్టోక్స్ సేన.. డే-1 ముగిసేసరికి 4 వికెట్లకు 251 పరుగులు చేసింది. భారత్‌తో పోలిస్తే ఇంగ్లండ్ స్వల్పంగా పైచేయి సాధించిందనే చెప్పాలి. అయితే నెటిజన్స్ మాత్రం టెన్షన్ వద్దు అని అంటున్నారు. దీనికి టాస్ సెంటిమెంటే కారణం.

### ఒక్క టాస్ గెలవకుండా..



ఈ ఏడాది ఆరంభం నుంచి టాస్‌ల విషయంలో టీమిండియాకు ఇంకా బ్యాడ్ లక్ నడుస్తోంది. 2025 జనవరి 31వ తేదీ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ టాస్ నెగ్గలేదు. అయితే టాస్ ఓడినా మెన్ ఇన్ బ్లూనే విజయాలు వరిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆరంభంలో రోహిత్ శర్మ సారథ్యంలో ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ ఒక్క టాస్ కూడా నెగ్గలేదు. అయినా 3 వన్డేల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్ చేసింది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీలోనూ ఇదే తంతు. ఒక్క పోరులోనూ కెప్టెన్ హిట్‌మ్యాన్ టాస్ గెలవలేదు. అయినా మన జట్టు ట్రోఫీని ఎగరేసుకుపోయింది. ఓవరాల్‌గా 12 వరుస మ్యాచుల్లో టాస్ కోల్పోయింది టీమిండియా. అయినా విజయం మాత్రం మనల్నే వరిస్తూ వస్తోంది.

### సెంటిమెంట్ రిపీట్..

ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5 టెస్టుల సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లోనూ భారత్ టాస్ ఓడిపోయింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ టాస్ నెగ్గలేదు. దీంతో ఈ మ్యాచ్‌లో గెలుపు భారత్‌దేనని.. మనల్ని ఎవడ్రా ఆపేది అని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. టాస్ సెంటిమెంట్ రిపీట్ అవడం ఖాయమని.. ఈ గెలుపుతో సిరీస్‌లో 2-1తో టీమిండియా ఆధిక్యంలోకి దూసుకెళ్లడం పక్కా అని చెబుతున్నారు.

## 2025 ఆసియా కప్- ఆ మీటింగ్?కు భారత్? దూరం




ఆసియా కప్ 2025 టోర్నీ నిర్వహణపై అప్డేట్- ఈ మీటింగ్?లో క్లారిటీ పక్కానట!

2025 : బంగ్లాదేశ్ పర్యటనను బీసీసీఐ వాయిదా వేయడంతో తాజాగా 2025 ఆసియా కప్? టోర్నీ నిర్వహణపై కూడా సందిగ్ధం నెలకొంది. బంగ్లాలో రాజకీయ పరిస్థితుల కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే బీసీసీఐ ఈ పర్యనను వాయిదా వేసినట్లు తెలుస్తోంది. అయితే జూలై ఆఖరి వారంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ఆసియా కప్ నిర్వహణపై చర్చ జరగనుంది. బంగ్లా క్యాపిటల్ ఢాకా ఈ మీటింగ్?కు వేదిక కానుంది. ఇక్కడే అసలు సమస్య వచ్చింది. బంగ్లాలో జరగనున్న %ూజజ% మీటింగ్‌కు హాజరు కావడం లేదని భారత్ ఇప్పటికే తేల్చి చెప్పిందట. అటు శ్రీలంక కూడా ఇదే బాటలో నడుస్తుంది. తాము కూడా ఈ మీటింగ్?లో పాల్గొనడం లేదని శ్రీలంక కూడా సమచారం ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. భారత్, శ్రీలంక హాజరు కాకపోయినప్పటికీ షెడ్యూల్ ప్రకారమే ఏసీసీ మీటింగ్ జరగడం పక్కా అని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారి ఒకరు వెల్లడించారు. 'సమావేశానికి మరో రెండు వారాల సమయం ఉంది. అన్ని సభ్య దేశాలు హాజరయ్యేందుకు ప్లాన్ చేసుకుంటున్నాయి. ఒకవేళ ఎవరైనా బంగ్లాదేశ్?కు రాకూడదని భావించినట్లైతే, వాళ్లు ఆన్‌లైన్? ద్వారా మీటింగ్?లో పాల్గొనవచ్చు. సమావేశం మాత్రం తప్పకుండా ఢాకాలోనే జరుగుతుంది. జులై 20- 24 మధ్య బంగ్లాదేశ్- పాకిస్థాన్ మధ్య మూడు టీ20ల సిరీస్ జరగనుంది. అందుకే ఏసీసీ సమావేశం ఇక్కడే నిర్వహించనుండటం సబబే. ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఏసీసీ సమావేశం ఢాకాలో జరగలేదు' అని పీసీబీ బోర్డు ప్రతినిధి పేర్కొన్నారు.

### భారత్ నుంచి దుబాయ్?కి షిఫ్ట్!

అయితే ముందుగా చేసిన షెడ్యూల్ ప్రకారం, ఈ సెప్టెంబర్?లో ఆసియా కప్ జరగాలి. ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు భారత్‌లోకి ఇవ్వడం కష్టంగా కనపిస్తోంది. 2025 ఛాంపియన్ ట్రోఫీ నుంచే ఈ ఒప్పందం అమలులో ఉంది. అప్పుడు ఆ టోర్నీకి పాకిస్థాన్ అతిథ్యం ఇవ్వగా, భారత్ మ్యాచ్?లు దుబాయ్?లో నిర్వహించారు. అందుకే టోర్నీని వేరే దేశానికి షిఫ్ట్ చేయాలని ఏసీసీకి బీసీసీఐ అడిగే అవకాశం ఉందని తెలుస్తోంది. మరోవైపు, అసలు టోర్నీని నిర్వహించేందుకు సిద్ధమేనా? అని బీసీసీఐని ఏసీసీ కూడా అడిగినట్లు కథనాలు వస్తున్నాయి. అయితే టోర్నీలో పాల్గొనడం పక్కా అని బీసీసీఐ ఇప్పటికే క్లారిటీ ఇచ్చింది. అయితే మ్యాచ్?లు భారత్‌లో కాకుండా దుబాయ్?లో నిర్వహించేందుకూ బీసీసీఐ సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

## నితీశ్? బౌలింగ్?కు గిల్? ఫిదా?- 'బాగుంది రా మామ' అంటూ ?



లార్డ్స్? వేదికగా ఇంగ్లాండ్?తో జరుగుతున్న మూడు టెస్ట్?లో టీమ్?ఇండియా కెప్టెన్? శుభ్?మన్? గిల్? తెలుగులో మాట్లాడం అభిమానులను ఆకట్టుకుంటోంది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్? ఓపెనర్లను ఔట్? చేశాడు యువ ఆల్?రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి. ఆ సమయంలోనే "బాగుందిరా మామా" అంటూ నితీశ్?ను మెచ్చుకుంటూ గిల్? అరవడం స్టంప్ మైక్‌లో రికార్డయ్యింది. ప్రస్తుతం ఈ మాటలు సోషల్? మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.


### 'బాగుంది రా మామ': గిల్?

నితీశ్ తన తొలి ఓవర్లోనే ఇంగ్లాండ్ ఓపెనర్లు బెన్ డకెట్, జాక్ క్రాలీలను అవుట్ చేశాడు. తన కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్?తో ఇతర బ్యాటర్లను పెవిలియన్ చేర్చాడు. 16వ ఓవర్‌లో ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్‌కు నితీశ్? కుమార్ ఒక సూపర్ డెలవరీ వేశాడు. దాంతో స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న గిల్ 'బాగుంది రా మామ' అంటూ తెలుగులో గట్టిగా అరిచాడు. అది కాస్త స్టంప్ మైక్‌లో రికార్డ్ అయింది. గిల్‌కు నితీశ్ తెలుగు బాగా నేర్పించాడంటూ నెటిజన్లు నవ్వుకున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్? మీడియాలో వైరల్?గా మారింది.ఇక మ్యాచ్ విషయానికి వస్తే ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్‌లోకి దిగింది. నితీశ్ కుమార్ రెడ్డి సూపర్ బౌలింగ్‌తో భారత్ ఆరంభంలోనే ఇంగ్లాండ్‌కు గట్టి షాక్ ఇచ్చింది. కేవలం 44 పరుగులకే ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. ఆ తర్వాత ఓలీ పోప్, జో రూట్ మధ్య మంచి భాగస్వామ్యం నమోదైంది. ఇద్దరూ కలిసి మూడో వికెట్‌కు వందకు పైగా పరుగుల పార్ట్నర్‌షిప్ నెలకొల్పారు. 44 పరుగులు చేసిన పోప్‌ను జడేజా ఔట్ చేశాడు.దీంతో 153 పరుగుల వద్ద ఇంగ్లాండ్ 3వ వికెట్ కోల్పోయింది. ఆ తర్వాత కొద్ది సేపటికే హ్యారీ బ్రూక్‌ను జస్ప్రీత్ బుమ్రా బౌల్డ్ చేశాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ 4 వికెట్ల నష్టానికిగానూ 251 పరుగులతో ఉంది. కెప్టెన్ బెన్ స్టోక్స్ (39), రూట్ (99) పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. భారత బౌలర్లలో నితీశ్ కుమార్ రెడ్డి 2, జడేజా, బుమ్రా చెరో వికెట్ తీసుకున్నారు.

# సినిమా చిత్రం

## ప్రియాంక చోప్రాపై పడ్డ వడా పావ్ ఫ్యాన్స్..!







హైదరాబాద్ వాళ్లకు బిర్యానీ సెంటిమెంట్ కాగా, తమిళ్ వాళ్లకు సాంబార్ ఇడ్లీ సెంటిమెంట్. అలాగే నార్త్ వాళ్లకు ముఖ్యంగా మహారాష్ట్ర వాళ్లకు వడా పావ్ సెంటిమెంట్. ముంబాయి వెళ్లిన వారు ఖచ్చితంగా వడా పావు తినాల్సిందే. వరల్డ్ ఫేమస్ అయిన వడా పావ్‌కు ఎంతో మంది అభిమానులు ఉంటారు. సౌత్ ఇండియాలోనూ వడా పావ్ కొన్ని చోట్ల అమ్ముతారు, కానీ అంతగా ఫేమస్ కాలేదు. ఇండియా మొత్తం వడా పావ్ కి ఉన్న గుర్తింపును గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సెలబ్రిటీలు సైతం వడా పావ్ గురించి ఏదో ఒక సమయంలో మాట్లాడటం మనం చూస్తూ ఉంటాం. చాలా మంది వడా పావ్ తమ ఫేవరేట్ అని చెప్పడం జరిగింది. ఇప్పుడు ఇదే వడా పావ్ కారణంగా గ్లోబల్ బ్యూటీ ప్రియాంక చోప్రా చిక్కుల్లో పడింది. ఇటీవల ఒక మీడియా చిట్ చాట్‌లో తన ఫేవరెట్ ఫుడ్ ఐటెమ్స్ గురించి చెప్పుకొచ్చింది. ఆ క్రమంలో రెండు ఫుడ్ ఐటెమ్స్‌ను పెట్టి ఇందులో మీ ఫేవరెట్ ఏది అంటూ ప్రశ్నించిన సమయంలో ఆమె ఒకటి పిక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇండియన్ ఫుడ్ ఐటెమ్స్ తో పాటు ఇంటర్నేషనల్ ఫుడ్ ఐటెమ్స్‌ను సైతం అందులో చేర్చారు. చాలా వాటికి రెండు ఇష్టం, రెండింటిలో ఏది బెస్ట్ అనేది ఎంపిక చేసుకోలేను అని చెప్పింది. కానీ వడా పావ్ విషయంలో మాత్రం అలా చెప్పలేదు. తనకు వడా పావ్ కంటే ఎక్కువగా హాట్ డాగ్ ఇష్టం అని, రెండింటిలో నేను హాట్ డాగ్‌ను ఎంపిక చేసుకుంటాను అంది. వడా పావ్ అంటే చాలా ఇష్టం, ఎక్కువగా తింటాను, కానీ నాకు హాట్ డాగ్ అనేది బలహీనత. అది పక్కన ఉండగా మరేది తినలేను అన్నట్లుగా చెప్పుకొచ్చింది. హాట్ డాగ్ అనేది అమెరికాలో మోస్ట్ పాపులర్ ఫుడ్ ఐటెం. ఈ మధ్య కాలంలో అమెరికాలోనే ప్రియాంక చోప్రా ఎక్కువగా ఉంటుంది, అంతే కాకుండా హాలీవుడ్ సినిమాలు, సిరీస్‌లు చేస్తుంది. అందుకే హాట్ డాగ్‌ను తన ఫేవరేట్ అని చెప్పడం ద్వారా అమెరికన్స్‌కి మరింత దగ్గర కావచ్చు అని ఈమె భావించి ఉంటుందని, అందుకే తన ఫేవరేట్‌గా హాట్ డాగ్‌ను చెప్పిందని చాలా మంది అంటున్నారు. వడా పావ్ కి ఉన్న క్రేజ్ ను తగ్గించే విధంగా ఆమె వ్యాఖ్యలు ఉన్నాయంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రియాంక చోప్రాను వడా పావ్ ఫ్యాన్స్ ఓ రేంజ్‌లో విమర్శలు చేస్తున్నారు. వడా పావ్ ఫ్యాన్స్ మొత్తం ఇప్పుడు ప్రియాంక చోప్రా మీద పడి మరీ ట్రోల్ చేస్తున్నారు. ఈ ట్రోల్స్ నుంచి ఆమె ఎలా బయట పడుతుందో చూడాలి. ఇప్పటికే ఈ విషయమై వివాదం తీవ్రతరం దాల్చుతోంది. ఆమె స్పందించకుంటే, క్షమాపణ చెప్పకుంటే ఆమె నుంచి రాబోతున్న సినిమాలపై ఆ ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వడా పావ్ విషయమై ప్రియాంక చోప్రా వ్యాఖ్యలను పలువురు నార్త్ ఇండియన్ ఆహార ప్రియులు ఖండిస్తున్నారు. కేవలం హాలీవుడ్ ప్రేక్షకుల హృదయాల్లో చోటు సంపాదించుకోవడం కోసం ప్రియాంక చోప్రా ఇలాంటి వ్యాఖ్యలు చేసిందని అంటున్నారు.

## 9 నెలల క్రితం మిస్సింగ్.. ఫ్లాట్ లో కుళ్లిన పాక్ నటి మృతదేహం..



పాకిస్థాన్ సినీ పరిశ్రమలో గుర్తింపు పొందిన నటి హుమైరా అస్గర్ అలీ మరణవార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. దాదాపు తొమ్మిది నెలలుగా కరాచీలోని తన నివాసంలో కుళ్లిపోయిన స్థితిలో ఆమె మృతదేహం ఉన్నట్లు తాజాగా వెల్లడైంది. ఇంటి యజమాని అద్దె రాకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన పోలీసులు ఆమె మృతదేహాన్ని గుర్తించారు.

### -చివరి ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ వైరల్

హుమైరా అస్గర్ చివరిసారిగా 2024 సెప్టెంబర్ 30న ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక ఫోటో షేర్ చేశారు. ఆ ఫోటోలో ఆమె ఆరెంజ్ సల్వార్ సూట్‌లో కనిపించి అనే క్యాప్షన్ ఇచ్చారు. ఈ పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది. అభిమానులు ఆమెకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఆమె చివరి పోస్ట్ ఇదే కావడం మరింత బాధను కలిగిస్తోంది.

### -ఇల్లు ఖాళీ, విద్యుత్ లేని జీవితం

పోలీసుల కథనం ప్రకారం.. హుమైరా అస్గర్ 2024 అక్టోబర్‌లో మరణించి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సెప్టెంబర్ నెల నుంచే విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని తెలుస్తోంది. విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడం, ఇంట్లో ఎలాంటి ఆహార పదార్థాలు లేకపోవడం వల్ల ఆమె ఒంటరిగా, బాధతో జీవించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. అంతేకాకుండా ఆమె నివసిస్తున్న అంతస్తులో ఎవరూ ఉండకపోవడం, బాల్కనీలో ఒక తలుపు మాత్రమే తెరిచి ఉండటం వల్ల దుర్వాసన బయటకు రాలేదని పోలీసులు చెప్పారు. అద్దె రాకపోవడంతో యజమాని ఇచ్చిన ఫిర్యాదుతోనే ఈ మృతదేహం బయటపడింది.

### -కుటుంబానికి దూరం.. ఒంటరితనంలో జీవితం

హుమైరా అస్గర్ 2015లో తన నటనా ప్రస్థానాన్ని ప్రారంభించారు. 'జస్ట్ మ్యారీడ్', 'ఎహసాన్ ఫరామోష్', 'గురు', 'చల్ దిల్ మేరే' వంటి టీవీ షోలలో నటించారు. 2015లో 'జలైబీ', 2021లో 'లవ్ వ్యాక్సిన్' సినిమాల్లో కనిపించారు. 2022లో %ూ=% డిజిటల్ ఛానెల్‌లో ప్రసారమైన 'తమాషా ఘర్' అనే రియాలిటీ షోలో పాల్గొని మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 2023లో 'బెస్ట్ ఎమర్జింగ్ టాలెంట్ %డ% రైజింగ్ స్టార్' అవార్డు కూడా పొందారు. 2017లో లాహోర్ నుంచి కరాచీకి మకాం మార్చిన హుమైరా, చివరి రెండేళ్లుగా కుటుంబ సభ్యులతో ఎలాంటి సంబంధాలు కొనసాగించలేదు. ఆమె తండ్రి మృతదేహాన్ని కరాచీలోనే సమాధి చేయాలని సూచించారు. ప్రస్తుతం పోలీసులు హుమైరా అస్గర్ మొబైల్ కాల్ రికార్డులను పరిశీలిస్తున్నారు. చివరి కాల్ అక్టోబర్‌లో జరిగినట్లు సమాచారం. అందువల్ల ఆమె అక్టోబర్‌లోనే మరణించి ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే, ఇన్ని నెలలుగా ఆమె గురించి ఎవరూ పట్టించుకోకపోవడం, కుటుంబ సభ్యులు విచారించకపోవడం స్థానికులను, విచారణాధికారులను ఆశ్చర్యంలో ముంచెత్తింది.

### -మరణించిన తర్వాత గుర్తింపు లభించడం ఓ విషాదం

ఒకప్పుడు వెలుగులో మెరిసిన నటి.. చివరికి ఒంటరిగా, గుర్తింపు లేకుండా కాలగర్భంలో కలిసిపోయింది. ఆమె మరణం సినీ ప్రపంచంలో, సోషల్ మీడియాలో, ఒంటరితనం ఎదుర్కొంటున్న సెలబ్రిటీల జీవితాలపై ఆలోచనను రేకెత్తిస్తోంది. హుమైరా అస్గర్ మరణం సినీ ప్రపంచానికి, అభిమానుల హృదయాలకు చిరకాలం గుర్తుండిపోయే విషాద ఘటనగా మిగిలిపోనుంది.

## రూ.100 కోట్ల హిట్ కుబేర.. ఎదురు చూపులకు తెర



ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందిన 'కుబేర' సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెల్సిందే. శేఖర్ కమ్ముల మార్క్ కనిపించడంతో పాటు, పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ మూవీగా కుబేర ఉండటంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ వసూళ్లు నమోదు అయ్యాయి. చాలా తక్కువ సమయంలోనే రూ.100 కోట్లకు పైగా వసూళ్లను సాధించిన కుబేర సినిమాకు తమిళనాడులో మాత్రం ఆశించిన స్థాయిలో పాజిటివ్ రెస్పాన్స్ దక్కలేదు. వసూళ్ల విషయంలోనూ అక్కడ నిరాశే మిగిలింది. తెలుగు ప్రేక్షకులు ఎక్కువ మంది థియేట్రికల్ రిలీజ్ అయిన సమయంలో కుబేర ను చూశారు. కానీ తమిళ్ ఆడియన్స్‌లో ఎక్కువ శాతం మంది కుబేర ను ఓటీటీలో చూడటం కోసం వెయిట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కుబేర సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు గుడ్ న్యూస్. అమెజాన్ ప్రైమ్ ఈ సినిమాను భారీ మొత్తానికి కొనుగోలు చేసిన విషయం తెల్సిందే. జూన్ 20న థియేటర్‌ల ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కుబేర' సినిమా ను అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఓటీటీ స్ట్రీమింగ్‌కు ఒప్పందం జరిగింది. రెండు వారాల పాటు తెలుగు రాష్ట్రాల్లో ఒక మోస్తరు వసూళ్లు సాధించింది. మూడో వారంలో పెద్దగా వసూళ్లు నమోదు కావడం లేదు. దాంతో నాల్గవ వారంలో కుబేర సినిమాను అమెజాన్ ప్రైమ్ స్ట్రీమింగ్ చేయడంకు రెడీ అయింది.

### ఒకరిపై ప్రేమ..ఇంకొకరిపై ద్వేషం..ఇదేంటి భాయ్!

తాజాగా అమెజాన్ ప్రైమ్ నుంచి కుబేర సినిమా స్ట్రీమింగ్ విషయమై అధికారిక ప్రకటన వచ్చింది. జులై 18వ తారీకున కుబేర సినిమాను స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్‌ను విడుదల చేయడం జరిగింది. సాధారణంగా పెద్ద హీరోల సినిమాలను స్ట్రీమింగ్‌కు ఒకటి రెండు రోజుల ముందు చెప్తారు. కానీ ఈ సినిమాకు మాత్రం వారం ముందే అధికారికంగా ప్రకటన చేయడంతో అందరి దృష్టిని ఆకర్షించారు. కుబేర సినిమా బాక్సాఫీస్ వద్ద దాదాపుగా రూ.150 కోట్ల వసూళ్లను రాబట్టింది. అందుకే కుబేర సినిమాను ఓటీటీలో చూడాలని చాలా మంది కోరుకుంటున్నారు. థియేటర్‌లో చూసిన వారు, చూడని వారు కూడా కుబేర ను అమెజాన్ ప్రైమ్‌లో జులై 18న చూసేందుకు ఎదురు చూస్తున్నారు.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com